

# సూర్య

www.suryaa.com

మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

బుధవారం 10 డిసెంబర్ 2025 పేజీలు 8


# మొదటి విడత ఎన్నికలకు పటిష్ఠ ఏర్పాట్లు

## - జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

**నాగర్‌కర్నూల్, ప్రతినిధి సూర్య న్యూస్:** తొలి విడత గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భం గా ఎన్నికల ప్రవర్తనా నియమా వళి పక్కాగా అమలు జరిగేలా పర్యవేక్షణ చేయాలని, ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే వరకు కోడ్ అమలులో ఉంటుందని రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణీ కుముదిని సూచించారు.



మంగళవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్, జిల్లాల కలెక్టర్లు, పోలీస్ అధికారులతో ఎన్నికల నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్ల పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం నుండి అదనపు కలెక్టర్, దేవ సహాయం, జనరల్ అబ్జర్వర్, రాజ్యలక్ష్మి, జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్, ఇతర అధికారులతో కలిసి నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. మొదటి విడత గ్రామపంచాయతీల ఎన్నికలపోలింగ్‌కు ఎలక్షన్ 48 గంటల ముందు ప్రచారం ముగించాలని,ఎన్నికల నియమ నిబంధనలు అనుసరిస్తూ ఎన్నికల ప్రక్రియను సజావుగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. మొదటి విడత ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని ఎన్నికలు నిష్పక్షపాతంగా నిర్వహించేలా అధికార యంత్రాంగం పకడ్బందీ చర్యలు తీసుకోవాలని ఆమె జిల్లాల కలెక్టర్లను ఆదేశిం చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడు తూ జిల్లాలో మొదటి విడత ఎన్నికల్లో ఎలాంటి సమస్యలు లేకుండా ఆరు మండలాల్లో కొనసాగే మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికలను సమన్వయంతో పనిచేసి ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకుంటుందని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, వీడియోకాన్ఫరెన్స్‌లో రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌కు వివరించారు. పోలింగ్ రోజున ఉదయం 9 గంటలకు 11 గంటలకు ఒంటిగంటకు అందించే పోలింగ్ వివరా లను ఎప్పటికప్పుడు అందజేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు. పోలింగ్ కేంద్రాల్లో వెబ్ క్యాస్టింగ్ నిర్వహణతోపాటు మైక్రో అబ్జర్వర్లను నియమించడం జరిగిందని రుట్ ఆఫీసర్లు జోనల్ ఆఫీసర్లు, పర్యవేక్షణలో పోలింగ్ ప్రక్రియలను అత్యంత సజావుగా పకడ్బందీగా నిర్వ హించేందుకు ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ కు జిల్లా కలెక్టర్ తెలిపారు. జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ గణపట్ రావు పాటిల్ మాట్లాడుతూ మొదటి విడతలో జరిగే గ్రామపంచాయతీ ఎన్నికలకు ఎక్కడ ఎలాంటి సమస్యలు తలెత్తకుండా జిల్లాల పోలీస్ యంత్రాంగం పటిష్ట చర్యలు తీసుకుందని, ఇక్కడ అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందస్తు ఏర్పాట్లతో పాటు అవసరమైన చోట్ల పోలీస్ పహారాన్ని ఏర్పాటు చేసినట్లు ఎస్పీ రాష్ట్ర ఎన్నికల కమిషన్‌కు వివరించారు. నాగర్ కర్నూల్ జిల్లా గ్రామపంచాయతీ ఎన్నికల సాధారణ పరిశీలకురాలు రాజ్యలక్ష్మి మాట్లాడుతూ... జిల్లాలో ఎన్నికలు అత్యంత సజావుగా జరిగేలా ప్రతి ఎన్నికల పోలింగ్ సిబ్బందికి పకడ్బందీగా శిక్షణ తరగతులు అందజేయడంతో పాటు మూడు విడుదల్లో రన్నిమజేషన్ చేసి ఎన్నికల సిబ్బందికి అవసరమైన శిక్షణ తరగతులకుతో పాటు పోలింగ్ ప్రక్రియలు చేపట్టే ప్రతి అంశాన్ని వివరించడం జరిగిందని ఆమె ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల కమిషన్‌కు వివరించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో జిల్లా వ్యయ పరిశీలకులు భీమ్లా నాయక్, డిపిఓ శ్రీరాములు, ఎన్నికల నోడల్ అధికారులు భాస్కర్, సీతారాం నాయక్ పాల్గొన్నారు.

# పోస్టర్ బ్యాలెట్‌ను పరిశీలించిన స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీనివాసరావు

**మల్దకల్ సూర్య న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం సర్పంచ్ ఎన్నికల్లో భాగంగా రెండో విడతలో 14వతేదీన జరగబోయే ఎన్నికలకు సంబంధించి గ్రామంలోని పోస్టర్ బ్యాలెట్, డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌ను గద్వాల జిల్లా స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీనివాసరావు సందర్శించారు. ఎన్నికలు జరుగుతున్న సమయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులకు సూచించారు. వీరి వెంట తహసిల్దార్ ఝాన్సీ రాణి, ఎంఈఓ సురేష్, ఎంపీడీవో ఆంజనేయ రెడ్డి, ఆర్ఐ మహేందర్, సీనియర్ అసిస్టెంట్ సూర్య ప్రకాష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# పేట జిల్లాలోని నాలుగు మండలాల్లో నిషేధాజ్ఞలు అమలు

## - ఆయా మండలాల్లో మద్యం దుకాణాలు మూసివేత



**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్యన్యూస్:** నారాయణపేట జిల్లాలో ఈనెల 11వ తేదీన జరగనున్న తొలి విడత గ్రామ పంచా యతీ ఎన్నికల సందర్భంగా, ఎన్నికల ప్రచారంపై అధికా రులు కీలక ఆదేశాలు జారీ చేశారు. తొలి విడత ఎన్నిక లు జరిగే కోస్గి, కొత్తపల్లి, గుండుమల్, మద్దూరు నాలుగు మండలాల పరి ధిలో మంగళవారం సాయంత్రమే 5:00 గంటల వరకు మాత్రమే అభ్యర్థులు తమ ప్రచారాన్ని ముగించా లని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిక్తా పట్నాయక్ స్పష్టం చేశారు. ఆ తర్వాత బహిరంగ ప్రచారానికి అనుమతి ఉండదని తెలిపారు.

**నిషేధాజ్ఞల అమలు....** ఎన్నికల సజావుగా నిర్వహణ కోసం ఇప్పటికే ఈ నాలుగు మండలాల్లో నిషేధాజ్ఞలు ఈరోజు మంగళవారం సాయంత్రం 5 గంటల నుంచి (సెక్షన్ 163 బి ఎన్ ఎస్ ఎస్) అమలులోకి వస్తాయనీ, ఐదు గురు లేదా అంతకంటే ఎక్కు వ మంది గుమిగూడటం నిషే ధం అన్నారు.

**మద్యం దుకాణాలు బంద్....** మంగళవారం సాయంత్రం 5 గంటల నుంచి పోలింగ్, ఓట్ల లెక్కింపు ముగిసే వరకు ఈ ప్రాంతాలలో అన్ని మద్యం దుకాణాలను మూసివే యాలని అధికారులను ఆదేశించారు.

**పోలింగ్ వివరాలు....** పోలింగ్ డిసెంబర్ 11వ తేదీ, గురువారం ఉదయం 7:00 గంటల నుంచి మధ్యాహ్నం 1:00 గంటల వరకు నిర్వహించబడుతుందనీ చెప్పారు.

**ఓట్ల లెక్కింపు....** పోలింగ్ ముగిసిన అనంత రం, అదే రోజు డిసెంబర్ 11నాడు మధ్యానం 2గంటల నుండి ఓట్ల లెక్కింపు ఆవెంటనే ఫలితాల వెల్లడి చేయడం జరుగుతుందని ఆమె తెలిపారు.

# పొంకాలు ఎక్కువ...పని తక్కువ

- సొంత మండలంలో చేసిన అభివృద్ధి లేదు....సొల్లు కబుర్లు తప్పా
- పెద్దమందడి చెరువుకు కానాయపల్లె నుండి ఎత్తిపోతల ద్వారా నీటిని అందించి తీరుతా
- రేవంత్ రెడ్డి రెండేండ్ల పాలనలో రూ.2లక్షల 60వేల కోట్ల అప్పు తప్పా..ఎలగబెట్టింది ఏమి లేదు
- సర్పంచ్ ఎన్నికల ప్రచారంలో మాజి మంత్రి. నిరంజన్ రెడ్డి





**సూర్య, వనపర్తి ప్రతినిధి** :ఇక్కడి నాయకులు సొంత మండలంలో 10 ఏండ్లలో చేయని అభివృద్ధి.. 2ఏండ్లలో చేస్తామని చెప్పడం తప్పా.. ఒక్క తట్టమట్టి కూడా తీయంలేదని... అడ్డం పొడుగు మాట్లాడడం తప్పా చేసింది ఏమి లేదని మాజి మంత్రి. నిరంజన్ రెడ్డి విమర్శించారు. సర్పంచ్ ఎన్నికల ప్రచారంలో భాగంగా పెద్దమందడి, జగత్పల్లి, మనిగిల్ల, అల్వాల, మోజర్ల తదితర గ్రామాల్లో ఆయన విస్తృతంగా పర్యటించి, ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ పెద్దమందడి చెరువుకు శంకర సముద్రం నుండి ఎత్తిపోతల పథకం ద్వారా రైతుల కష్టాలు తీర్చాలని భావించామని, అంతలోనే ఎన్నికలు రావడం ప్రభుత్వం మారడం వల్ల సాధ్యం కాలేదన్నారు.బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపిస్తే ఎత్తి పోతల పథకం సాధించి,రైతాంగ వెతలు తీరుస్తానని స్పష్టం చేశారు. రెండేండ్లు ఏమి పీకలేనివారు ఇప్పుడు ఏమి అభివృద్ధి చేస్తారని....రేవంత్ రెడ్డి వచ్చిన రెండేండ్లలో 2లక్షల 60వేల కోట్లు అప్పు చేసి ఏమి ఎలగబెట్టారని దుయ్యబట్టారు. కాంగ్రెస్ పార్టీ 420 హామీలు, ఆరు గ్యారంటీలు ఇచ్చి అమలు చేయకుండా ప్రజలకు శూన్యహస్తం చూపిందని ఎద్దేవ చేశారు. గ్రామాల్లో కార్మికులకు జీతాలు లేక,ట్రాక్టరుకు డీజిల్ పోసే దిక్కు కూడా కాంగ్రెస్ ప్రభుత్వంలో లేదని ఘాటుగా విమర్శించారు. వచ్చేది బిఆర్ఎస్ ప్రభుత్వమని,గ్రామాల అభివృద్ధి జరగాలంటే బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమములో గట్టు యాదవ్,జగదీశ్వర్ రెడ్డి,పలుస రమేష్ గౌడ్, గంధం పరంజ్యోతి, బండారు కృష్ణ, ప్రేమ్ నాథ్ రెడ్డి,స్టార్ రహీ%శీ%,గులాం ఖాదర్, ఇమ్రాన్, చిట్యాల రాము తదితరులు పాల్గొన్నారు.

# ఏసీబీవలకు చిక్కిన ఇన్చార్జ్ విద్యుత్ ఏ.ఈ



**వెల్దండ. సూర్యన్యూస్:** లంచం తీసుకుంటూ అవినీతి అధికారులకు ఏ.సీ.బీకి పట్టుబడ్డ సంఘటన చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే. వెల్దండ మండల విద్యుత్ ఇంచార్జ్ ఏ ఈ వెంకటేశ్వర్లు. మండల పరిధిలోని. వ్యవసాయ పొలంలో. ఇల్లు నిర్మించుకున్నాడు. విద్యుత్ కనెక్షన్ కోసం. సంప్రదించగా ఏ ఈ సూచన మేరకు. ట్రాన్స్ఫార్మర్ కు డి.డి 60 వేల రూపాయ లు. తీశాడు. మీటర్ ఏర్పాటు చేసేందుకు. అదనంగా 20.వేల రూపాయల లంచాన్ని అడిగాడు. 20. వేలు ఇచ్చుకోలేనని 15. వేలకు ఒప్పందం కుదుర్చుకున్నాడు. దీంతో మహబూ బ్నగర్ జిల్లా కేంద్రంలోని ఏ.సీ.బీ అధికారులని ఈ నెల. ఐదవ తేదీన. ఫిర్యాదు చేశాడు. దీంతో ఏసీబీ అధికారులు వెరిఫై చేసి నిజమేనా కాదా అని నిజనిర్ధారణ చేసుకొని అతనిపై నిఘ పెట్టారు దీంతో మంగళవారం. వ్యవసాయ క్షేత్రంలో బాధితుని ఇంటి వద్ద డబ్బులు ఇస్తుండగా 15 వేల రూపాయలను రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. అనంతరం ఉన్నత విద్యుత్ అధికారులకు సమాచారం అందించారు అనంతరం అతన్ని అదుపులోకి తీసుకొని మండల కేంద్రంలోని సబ్ స్టేషన్ లో రికార్డులను పరిశీలిస్తున్నట్లు. అదేవిధంగా. అతని నివాసంజడ్చర్లలో. మరో ఏ.సీ.బీ అధికారులు తనిఖీలు చేపట్టామని. అదేవిధంగా 15వేల రూపాయలు. బుధవారం కోర్టులో ప్రవేశపెట్టనున్నట్లు ఏ.సీ.బీ నల్లగొండ డిఎస్పి. జగదీష్ చంద్ర.మహబూబ్నగర్ ఏ.సీ.బీ అధికారులు పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధి ప్రధాన ధ్యేయం : కురువ భాషన్న



**ఆత్మకూరు/ మేజర్ న్యూస్:** గ్రామ అభివృద్ధి ప్రధాన ధ్యేయమని ఆత్మకూరు మండలం కత్తెపల్లి గ్రామ సర్పంచ్గా పోటీ చేస్తున్న కురువభాషణ తెలిపారు. మంగళవారం గ్రామంలో తన అనుచరులతో ఇల్లు ఇల్లు తిరుగుతూ తన గుర్తు ఉంగరం గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. గ్రామంలో అభివృద్ధి కోసం సిసి రోడ్ల ఏర్పాటు డ్రైనేజీల ఏర్పాటు విద్యుత్ సమస్యను పరిష్కరించడం ప్రజలకు ఎప్పటికీ అందుబాటులో ఉండి ప్రజల అభివృద్ధికి నిరంతరం కృషి చేయడం ప్రభుత్వ పథకాలు ప్రతి ఒక్కరికి చేరే విధంగా కృషి చేయడం నా కర్తవ్యం గా భావిస్తానని ఆయన తెలిపారు. ప్రజలు ఆదరించాలని అభివృద్ధి చేసి చూపిస్తానని తెలిపారు.

## ప్రజలకు సేవ చేయడమే నా లక్ష్యం

### - సర్పంచ్ అభ్యర్థి గద్దె గూడెంమహేశ్వరి నర్సింగ్ రావు



**కోయిల్ కొండసూర్య న్యూస్ :** ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండి ప్రజలకు సేవ చేయడమే నా లక్ష్యమని సర్పంచ్ అభ్యర్థి మహేశ్వరీ నర్సింగ్ రావు తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలో ఉన్న కోయిల్ కొండ లో ఇంటింటికి తిరిగి బ్యాట్ గుర్తుకు ఓటు వేయాలని జోరుగా ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి మాట్లాడుతూ, ప్రజలు ఆదరించి బ్యాట్ గుర్తుకు ఓటు వేసి గెలిపించిన వెంటనే గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రజలకు ఏ సమస్య వచ్చిన ఆదుకుంటానని ఆమె తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గద్దె గూడెం నవీన్ , గ్రామస్తులు,యువకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## గుడిబండ గ్రామంలో ముమ్మరంగా ఇంటింటి ప్రచారం : సర్పంచ్ అభ్యర్థి మాన్ల నరసింహులు



**దేవరకద్ర సూర్య న్యూస్ :** మండల పరిధిలోని గుడిబండ గ్రామంలో సర్పంచ్ అభ్యర్థి నరసింహులు. కాంగ్రెస్ కార్యకర్తలు అమ అమరేశ్వరరెడ్డితో కలిసి గ్రామంలోని పూరవీధుల గుండా తిరుగుతూ కత్తెర గుర్తుకు ఓటు వేసి గెలిపించాలంటూ ఒకసారి అవకాశం ఇవ్వండి గ్రామాన్ని అభివృద్ధి చేసి చూపిస్తా అని వారు అన్నారు. అనంతరం అమరేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం తోనే గ్రామ అభివృద్ధి సాధ్యమని వారు అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నా రాజకీయ జీవితం ప్రజాసేవకే : మాజీ ఎంపిటిసి కృష్ణారెడ్డి



**మల్దకల్ సూర్య న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల పరిధిలోని డి అమరవాయి గ్రామంలో స్వతంత్ర అభ్యర్థిగా మాజీ ఎంపిటిసి కృష్ణారెడ్డి ముమ్మరంగా మంగళవారం ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నా రాజకీయ జీవితం ప్రజాసేవకే అంకితం చేశానని అన్నారు. గత 30 సంవత్సరాల నుంచి గ్రామంలో రాజకీయాల్లో క్రియాశీలకంగా పాల్గొంటూ ఉన్నానని పేర్కొన్నారు. గ్రామంలో గతంలో ఎంపిటిసిగా పనిచేసి గ్రామ అభివృద్ధికి తోడుపడ్డానని పేర్కొన్నారు. ఈసారి గ్రామ సర్పంచ్ జనరల్ సీటు రావడంతో తనకు అవకాశం ఇవ్వాలని గ్రామ ప్రజల్ని కోరుకున్నారు. గ్రామంలోని ప్రతి సమస్యను తన సమస్యగా భావించి ప్రజల కష్టాలలో భాగం పంచుకుంటానని పేర్కొన్నారు. గ్రామంలో ఉన్న సమస్యలను సర్పంచ్ గా ఎన్నుకున్న వెంటనే పరిష్కరిస్తానని గ్రామ ప్రజలకు సమన్యాయం చేస్తానని ఆయన తెలిపారు. నన్ను సర్పంచ్ గా గెలిపించి ప్రజా సేవ చేసే భాగ్యం కల్పించాలని ఓటర్లను కోరుకున్నారు. అవకాశం ఇస్తే గ్రామ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. గ్రామ అభివృద్ధి పై పలు హామీలను వెల్లడించారు. గ్రామంలోని సిసి రోడ్లు, ఇంటింటికి కొలాయి, వీధిలైట్లు గ్రామంలోని యువతకు క్రీడా ప్రతిభను వెలికి తీయడం కోసం కృషి చేస్తారన్నారు. బ్యాట్ గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, వార్డు మెంబర్లు, గ్రామ యువకులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మోసపూరిత వాగ్దానాలను నమ్మకండి

### - బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బంగ్లా లక్ష్మి కాంత్ రెడ్డి



**అమరచింత, సూర్య న్యూస్:** స్థానిక ఎన్నికలలో అధికార పార్టీ నాయకులు చెప్పే మోసపూరిత వాగ్దానాలను నమ్మకండి అని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బంగ్లా లక్ష్మి కాంత్ రెడ్డి ప్రజలకు పిలుపు నిచ్చారు. మంగళవారం అమరచింత మండలపరిధిలోని మస్తీపూరులో బిజెపి మండల విస్తృతస్థాయి ఎన్నికల సమావేశాన్ని నిర్వహించారు. ఇట్టి లక్ష్మీ కాంత రెడ్డి మాట్లాడుతూ స్థానిక ఎన్నికలలో ప్రజా సమస్యలపై పోరాడుతున్న బిజెపి పార్టీ బలపరిచిన అభ్యర్థులను ఈ స్థానిక ఎన్నికలలో ఓటర్లందరూ బిజెపి పార్టీ ఆదరించే గెలిపించాలని కోరారు. మండల పరిధిలోని కొంకనివాని పల్లె, పామిరెడ్డి పల్లె, మస్తీపూర్, కిష్టం పల్లి గ్రామాలలో బిజెపి తరఫున పోటీ చేస్తున్న అభ్యర్థులను గెలిపించాలని ఆయన కోరారు. కార్యకర్తలందరూ బిజెపి పార్టీ అభ్యర్థులను గెలిపించుకొనేందుకు సైనికుల పనిచేసి గెలిపించుకోవాలని కార్యకర్తలకు ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నారాయణపేట జిల్లా బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు మేరువ రాజు, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్, నాయకులు క్యామ భాస్కర్, ధర్మపురం శీను, భరత్ సింహారెడ్డి, ఒగ్గు వెంకటేష్, భీమ్సేన్, ముష్టి విజయ్, బిజెపి అభ్యర్థులు దామోదర్ రెడ్డి, డబ్బా సుజాత, నరసింహ, ప్రభాకర్, కృష్ణ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## గాజులపేట అభివృద్ధికోసం కత్తెర గుర్తుకు ఓటెయ్యండి

### - బిజెపి సర్పంచ్ అభ్యర్థి కోసిగినారాయణమ్మ



**పాలమూరు సూర్యన్యూస్:** గాజులపేట గ్రామ సర్పంచిగా గెలిపిస్తే గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని, కత్తెర గుర్తుకు ఓటేసి గెలిపించాలని గాజులపేట గ్రామపంచాయతీ బిజెపి సర్పంచ్ అభ్యర్థి కోస్గి నారాయణమ్మ సతీష్ అన్నారు. మంగళవారం గ్రామంలో పార్టీ నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం విస్తృతంగా నిర్వహించారు. సర్పంచిగా గెలుస్తే 24 గంటలు అందుబాటులో ఉంటూ గాజులపేటను అభివృద్ధి పథంలో నడిపిస్తానని ఓటర్లను అభ్యర్థించారు.

## మీడియా సెంటర్‌ను సందర్శించిన జిల్లా కలెక్టర్



**నారాయణపేటటౌన్ సూర్యన్యూస్:** గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో కలెక్టరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సెంటర్‌ను మంగళవారం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె కంట్రోల్ రూమ్ యొక్క పనితీరును పరిశీలించారు.సంబంధిత అధికారులు తోమాట్లాడుతూ ఎప్పటికప్పుడు గ్రామ పంచా యతీ ఎన్నికలకు సంబంధిం చిన సమాచారాన్ని సేకరించి అధికారులకు అందించాలని అన్నారు. కంట్రోల్ రూమ్ కి వచ్చిన రెండు ఫిర్యాదులపై ఆరా తీశారు. అలాగే ప్రతి రోజు ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాలో వస్తున్న వార్త లను పరిశీలించి మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ కు సంబంధించిన వార్తలను గుర్తించి సంబంధిత అధికారులకు తెలియజేయా లని సిబ్బందికి ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక డంపు సీజ్



**మాగనూర్ సూర్య న్యూస్ :** మండలంలోని వడ్వాట్ లోని పల్లె ప్రకృతి వనం సమీపంలో అక్రమంగా 6 ట్రాక్టర్ల ఇసుక డంప్ ను మంగళవారం మండల తహశీల్దార్ అదేశాల మేరకు ఆర్ ఐ బాల్ రాజ్ సీజ్ చేసినట్లు ఓ ప్రకటనలో పేర్కొన్నారు. మండలంలో ప్రభుత్వ అనుమతులకు విరుద్ధంగా ఎవరైనా అక్రమంగా మొర్రం ఇసుక, తరలించిన,డంపు చేసిన చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## ప్రజలకు సేవ చేయడమే మా లక్ష్యం



**మల్దకల్ సూర్య న్యూస్:** వెంకట్రామిరెడ్డి, పావని గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి బలపరిచిన సర్పంచ్ అభ్యర్థిగా మల్లారెడ్డి నాగర్ దొడ్డి గ్రామంలో నిరంతరం అందుబాటులో ఉండి ప్రజలకు సేవ చేస్తారని వెంకట్రాంరెడ్డి తెలిపారు. జోగులాంబ గద్వాల జిల్లా ధరూర్ మండల పరిధిలోని నాగర్ దొడ్డి గ్రామంలో మంగళవారం వైస్ ఎంపీపీ వెంకట్రామీరెడ్డి, పావని దంపతులు ప్రజలతో కలిసి ఇంటింటికి తిరిగి జోరుగా ప్రచార కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ :సర్పంచ్ గా మల్లారెడ్డి ని గెలిపించి ప్రజా సేవ చేసే భాగ్యం కల్పించాలని ఓటర్లను కోరుకున్నారు. అవకాశం ఇస్తే గ్రామ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటారని హామీ ఇచ్చారు. అదేవిధంగా గ్రామ అభివృద్ధి పై పలు హామీలను వెల్లడించారు. గ్రామంలోని సిసి రోడ్లు, ఇంటింటికి కొళాయి, వీధిలైట్లు, గ్రామంలోని యువతకు క్రీడా ప్రతిభను వెలికితీయడం కోసం కృషి చేస్తారన్నారు. గ్రామంలో వృద్ధులు, దివ్యాంగులకు అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందేలా వ్యవస్థను బలోపేతం చేస్తానన్నారు. మొత్తంగా గ్రామ ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ గ్రామానికి సమర్థవంతమైన పరిపాలన అందించడమే తన లక్ష్యమని ప్రజలు ఆశీర్వదించి గ్రామ సర్పంచ్ గా మల్లారెడ్డి కత్తెర గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని వెంకటరామీ రెడ్డి వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మహిళలు పాల్గొన్నారు.

## కోటకదిర అభివృద్ధికి సైనికుడిలా పనిచేస్తా



**పాలమూరు సూర్య న్యూస్:** గ్రామ ప్రజలకు అహర్నిశలు అందుబాటులో ఉండేందుకు యువకుడిగా ముందు నిలబడ్డానని ఆదరించి గెలిపించాలని కోటగదిర కాంగ్రెస్ సర్పంచి అభ్యర్థి మల్లు జగదీశ్వర్ రెడ్డి అన్నారు. మంగళవారం గ్రామంలో కత్తెర గుర్తు చూపిస్తూ విస్తృతంగా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోట కదిర గ్రామ అభివృద్ధి కోసం సైనికుడిలా పని చేస్తానని, అత్యధిక మెజార్టీతో గెలిపించి అభివృద్ధికి బాటలు వేయాలని విజ్ఞప్తి చేశారు.

## ముంపు బాధితులకు నష్టపరిహారం ఇప్పించే పూచి నాది : మాజీమంత్రి నిరంజన్ రెడ్డి



**గోపాల్పేట సూర్య :** బుద్ధారం రిజర్వాయర్ ముంపు భూమి కోల్పోయిన రైతులకు నష్టపరిహారం ఇప్పించే పూజ నాది అని మాజీ మంత్రి అన్నారు మొదటి విడత సర్పంచ్ ఎన్నికల్లో భాగంగా మంగళవారం మండల పరిధిలోని బుద్ధారం గ్రామానికి వచ్చి బిఆర్ఎస్ అభ్యర్థి శేఖర్ గౌడ్ కు ప్రచారం చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ రెండేళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి ఏమీ లేదని బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపిస్తే రాబోవు కాలంలో అభివృద్ధి చేసి చూపిస్తామని విద్యావంతుడు శేఖర్ గౌడ్ ను సర్పంచిగా గెలిపించి గ్రామ అభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు ఉన్నారు

## రాజమూర్ సర్పంచ్ అభ్యర్థిగా యువకుడిగా మి ముందుకు వచ్చా : అభివృద్ధి గ్రామంగా మారుస్తా

**దేవరకద్ర సూర్య న్యూస్:.** చిన్నరాజమూర్ గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా యువకుడిగా మీ ముందుకు వచ్చా అవకాశం ఇవ్వండి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని యువ నాయకుడు. సర్పంచ్ అభ్యర్థి హనుమంతు అన్నారు. గ్రామంలోని పెల్లిలో తిరుగుతూ గత కొన్ని ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీని నమ్ముకుని కట్టుబడి ఉన్న అని ఈసారి అవకాశం వచ్చింది ఆదరించండి. ఉంగరం గుర్తుకు ఓటేసి గెలిపించండి అంటూ ముమ్మరంగా ప్రచారం కొనసాగించారు..

## అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తా హాజీలాపూర్ సర్పంచ్ అభ్యర్థి. జ్యోతి ప్రభాకర్ గౌడ్

**దేవరకద్ర సూర్య న్యూస్ :.** అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తా అంటూ అజిలాపూర్ గ్రామంలో సర్పంచ్ అభ్యర్థి జ్యోతి.ప్రభాకర్ గౌడ్ గ్రామంలోని గడప గడప తిరుగుతూ టిఆర్ఎస్ పార్టీ నుండి మొదటిసారిగా సర్పంచ్ అభ్యర్థిగా మీ ముందుకు వచ్చాయని అవకాశం ఇవ్వండి గ్రామానికి అభివృద్ధి చేసి చూపిస్తా అంటూ ప్రజలను కోరుతూ. ఉంగరం గుర్తుకు ఓటేసి గెలిపించాలంటూ కోరారు వారి వెంట టిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు..

## తెలంగాణ తల్లి విగ్రహం ఆవిష్కరణ

### - జిల్లా అటవీశాఖ అధికారి రోహిత్ గోపిడి



**నాగర్‌కర్నూల్, సూర్యన్యూస్:** కలెక్టరేట్ ఆవరణలో మంగళవారం తెలంగాణ తల్లి అవతరణ ఉత్సవాలు నిర్వహించారు. వివిధశాఖల అధికారులు, ఉద్యోగులు పాల్గొని జయజయహే తెలంగాణ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా కలెక్టరేట్‌లలో నూతనంగా నెలకొల్పిన తెలంగాణ తల్లి విగ్రహాన్ని మంగళవారం అదనపు కలెక్టర్లు అమరేందర్, దేవ సహాయంలతో కలిసి జిల్లా అటవీశాఖ అధికారి రోహిత్ గోపిడి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రోహిత్ గోపిడి, మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా జిల్లా కలెక్టర్ కార్యాలయాల్లో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించుకోవడం శుభ పరిణామం అన్నారు. తెలంగాణ అస్తిత్వం, ఆత్మగౌరవం, సాంస్కృతిక వారసత్వానికి తెలంగాణ తల్లి విగ్రహం ప్రతీకగా నిలుస్తుందని, ప్రజలలో ఐక్యత, ఆత్మగౌరవాన్ని పెంపొందించే విధముగా తెలంగాణ తల్లి నిలుస్తుందని, భవిష్యత్ తరాలకు తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలు, విలువలను చేరవేయడానికి ఈ విగ్రహం ఉపయోగపడుతుం దని తెలిపారు. ఈ కార్యక్రమానికి కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్, అన్ని శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కిష్టాపురంలో హజరత్ షేక్ అల్లీ సాహెబ్ తాత ఉర్సు ఉత్సవాల కరపత్రాలు విడుదల





**ఐజ సూర్య న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా, అయిజ మండలం పరిధిలోని కిష్టాపురం గ్రామంలో ప్రతి ఏటా నిర్వహించే హజరత్ షేక్ అల్లీ సాహెబ్ తాత ఉర్సు ఉత్సవాల సందర్భంగా గ్రామ పెద్దలు, యువకులు కలిసి ఇవాళ ఉత్సవాల కరపత్రాలను విడుదల చేశారు. ఈ ఉత్సవాలు ఈ నెల 12వ తేదీన గంధంతో ఘనంగా ప్రారంభం కానున్నాయి. ఆ తర్వాత 13వ తేదీన ప్రధాన ఉర్సు కార్యక్రమం ఉంటుంది, మరియు 14వ తేదీన కిస్తి కార్యక్రమంతో ఈ మూడు రోజుల ఉత్సవాలు ముగుస్తాయి. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ, ఉర్సు ఉత్సవాలలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని, అల్లీ సాహెబ్ తాతను దర్శించుకుని ఆయన కృపకు పాత్రులు కావాలని కోరారు. ఈ కరపత్రాల విడుదల కార్యక్రమంలో కుమ్మరి రవికుమార్, కుమ్మరి నరేష్, గొల్ల నరేంద్ర, కుర్వ ఉరుకుందు, కె. రాజు, కుమ్మరి తిమ్మప్ప, కుమ్మరి మద్దిలేటి, కుమ్మరి తిమ్మప్ప మరియు గ్రామానికి చెందిన పలువురు యువకులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## ఏకగ్రీవ సర్పంచ్‌ను సన్మానించిన ఎమ్మెల్యే తూడి మేగారెడ్డి



**పెబ్బేరు సూర్య న్యూస్ :** పెబ్బేరు మండలం పెంచికల పాడు నూతన సర్పంచ్‌గా ఏకగ్రీవంగా ఎన్నికైన జయన్న నాయుడును వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించి సత్కరించారు, అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఏకగ్రీవంగా సర్పంచ్ ఎన్నుకోవడం ఎంతో సంతోషంగా ఉందని, ఎన్నికకు సహకరించిన జయన్న నాయుడు గారిని, మరియు గ్రామ ప్రజలకు ధన్యవాదములు తెలుపుతూ,గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో. మార్కెట్ వైస్ చైర్మన్ ఎద్దుల విజయవర్ధన్ రెడ్డి. మండల కాంగ్రెస్. కొంతం దయాకర్ రెడ్డి. రంజిత్ కుమార్. నాయకులు. గ్రామ నాయకులు. తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించాలి

### - ఎంపీడీవో చంద్రశేఖర్

### - ప్రిసైడింగ్ అధికారులకు ఎన్నికల నిర్వహణపై శిక్షణ



**లింగాల, సూర్య న్యూస్:** గ్రామ పంచాయతీ ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించాలని మండల ఎన్నికల అధికారి, ఎంపీడీవో చంద్రశేఖర్ అన్నా రు. బుధవారం స్థానికంగా ఉన్నఫంక్షన్‌హాల్‌లో ప్రిసైడింగ్ అధికారులకు ఎన్నికల నిర్వహనపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. పోలింగ్ కేంద్రాల ఏర్పాట్లు, విధుల్లో నిష్పాక్షికత, బ్యాలెట్ బాక్సులు నిర్వహణ, బ్యాలెట్ ఓటింగ్ పద్ధతులు, రూల్స్ అండ్ రెగ్యులేషన్స్ను అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.ఎన్నికల సమయంలో అప్రమత్తంగా ఉంటూ నిబంధనలను అమలు చేయాలన్నారు. ఎలాంటి తప్పిదాలకు తావులేకుండా ముందస్తు ప్రణాళికతో పనిచేయాలన్నారు. ఎన్నికల సమయంలో చిన్నతప్పిదాలే పెద్ద సమస్యలకు దారి తీసే ప్రమాదం ఉన్నందున ప్రతి అంశాన్ని జాగ్రత్తగా పరిశీలించాలని అన్నారు. కేంద్రాల వద్దవృద్ధులు, వికలాంగులు, గర్భిణీల కోసం ప్రత్యేక సౌకర్యాలు కల్పిం చాలని, క్యూలైన్ల నిర్వహణలో శ్రద్ధ వహించాలని అన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో వద్ద తప్పనిసరిగా అన్ని మౌలిక వసతులు కల్పించాలన్నారు. ఉదయం ఏడు గంటలకే పోలింగ్ ప్రక్రియను ప్రారంభించేలా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసుకోవాలని అన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో అనుమతి ఇచ్చిన ఏజెంట్లను మాత్రమే పోలింగ్ కేంద్రాల్లోకి అనుమతించేలా చర్యలు తీసుకోవాలని, ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 1:00 వరకు ఎన్నికలను సజావుగా నిర్వహించి, మధ్యాహ్న1:00 వరకు ఎన్నికలను సజావుగా నిర్వహించాలన్నారు. మధ్యాహ్నం 2 గంటల నుండి ఓట్ల లెక్కింపు పక్రియ చేపడుతూ ముందుగా వార్డుల వారిగా కౌంటింగ్ చేసిన తర్వాత సర్పంచ్ ఓట్ల లెక్కించాల్సి ఉంటుందన్నారు. ఎన్నికల విజయం సాధించిన వార్డు సభ్యుల సమక్షంలో ఉపసర్పంచ్ ఎన్నికలు నిర్వహించి ఉపసర్పంచ్ ఎన్నిక ప్రక్రియను కూడా అదే రోజు పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని, అనివార్య కారణాల వల్ల గెలిచిన అభ్యర్థులు అందుబాటులో లేకుంటే మరుసటి రోజు ఉపసర్పంచ్ ఎన్నికను నిర్వహించాల్సి ఉంటుందని తెలిపారు. అధికారులను సమయపాలన, క్రమశిక్షణ, నిష్పక్షపాత ధోరణితో గ్రామ పంచాయతీ ఎన్నికలను విజయవంతంగా నిర్వహించాలని అన్నారు.

# మనిగిళ్ళ సర్పంచిగా శివ యాదవ్‌ను గెలిపించండి

### - బీసీ పొలిటికల్ జేఏసీ చైర్మన్ డాక్టర్ రాచాల యుగంధర్ గౌడ్



**సూర్య, వనపర్తి ప్రతినిధి :** మనిగిళ్ళ గ్రామ సర్పంచిగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి శివయాదవ్ కత్తెర గుర్తుపై ఓటేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ డాక్టర్ రాచాల యుగంధర్ గౌడ్ ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.మంగళవారం పెద్దమందడి మండలం మనిగిళ్ల గ్రామంలో శివకు మద్దతుగా ప్రచారం నిర్వహించి మాట్లాడారు. గత ప్రభుత్వంలో మనిగిళ్ళ గ్రామంలో జరిగిన అక్రమాలను, మాజీ మంత్రి కబ్జాల మీద ప్రశ్నించిన శివ యాదవ్ ను అక్రమంగా అరెస్టు చేయించి పోలీసులచే లాఠీ దెబ్బలు కొట్టించి నాటి పాలకులు పైశాచిక ఆనందం పొందారన్నారు.లాటీ దెబ్బలు తిని కేసులను ఎదుర్కొని ధైర్యంగా నిలబడిన శివ యాదవ్‌కి ఎమ్మెల్యే మేఘారెడ్డి మనిగిళ్ల సర్పంచ్ అభ్యర్థిగా అవకాశం ఇచ్చారన్నారు.ఎమ్మెల్యే మేఘారెడ్డికి అత్యంత సన్నిహితుడుగా ఉన్న శివయాదవ్ ద్వారానే మనిగిళ్ళ గ్రామ అభివృద్ధి సాధ్యమని పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో శివయాదవ్ మీద అక్రమ కేసులు పెట్టించడమే గాక, నేడు శివ యాదవ్ పై పోటీకి కూడా అతడినే అభ్యర్థిగా నిలపడం మాజీమంత్రి అహంకారానికి పరాకాష్ట అని మండిపడ్డారు. ప్రజాస్వామ్యంలో ఎన్నికలను ఎదుర్కోవడానికి ఉన్నత చదువు అక్కర్లేదని, చదువుకున్న అహంకారంతో ప్రజలను వేధించే వ్యక్తి కన్నా... సంస్కారంతో ఊరికి మేలు చేయాలనే తపన ఉన్న శివ యాదవ్ ను ఎన్నుకోవడం మేలని అభిప్రాయపడ్డారు.గత ప్రభుత్వంలో శివ యాదవ్ పై అక్రమ కేసులు పెట్టించిన నియంతపై అతనికి సహకరించిన అధికారులపై బిసి పొలిటికల్ జేఏసీ ఆధ్వర్యంలో గల్లీ నుండి ఢిల్లీ వరకు పోరాటం చేసి, అణచివేతకు గురైన శివయాదవ్‌కు అండగా నిలబడ్డామని గుర్తు చేశారు. ప్రతి రోజూ ప్రజలకు అందుబాటులో ఉంటూ..ప్రజా సమస్యలపై అవగాహన కలిగి, వాటి పరిష్కారానికి కృషిచేయడంతో పాటు అధిక నిధులు తెచ్చి గ్రామాభివృద్ధి చేయగలిగే శివ యాదవ్ గారి కత్తెర గుర్తుపై ఓటేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తిరుపతి రెడ్డి, బీసీ పొలిటికల్ జెఎసి నాయకులు వివి గౌడ్, అంజన్న యాదవ్, దేవర శివ, రమేష్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు అంబటి రమేష్, మద్దిలేటి, వెంకటన్న, హరిజన్ రత్నయ్య, మహేష్ యాదవ్, శ్రీనివాస్ రెడ్డి, బోడి కృష్ణ, భూపని మన్యం, కొండ శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పుట్టిన ఊరికి రుణ తీర్చుకునే అవకాశం

### - సాఫ్ట్ వెర్ కొలువు వదిలి సర్పంచ్ గిరికి పోటీ

### - ఉడుతల భాస్కర్ యాదవ్



**చిన్నంబావి సూర్య న్యూస్:** వనపర్తి జిల్లా చిన్నంబావి మండలం పెద్ద దగడ గ్రామ సర్పంచ్‌గా ఓ సాఫ్ట్‌వేర్ ఉద్యోగి బరిలోకి దిగారు. వారానికి ఐదు రోజులు మాత్రమే పని, ఏసీ ఆఫీస్‌లో విధులు, ఇంటి నుంచి కార్యాలయానికి క్యాబ్ సదుపాయం, లక్షల్లో జీతం వంటి విలాసవంతమైన జీవితాన్ని వదిలేసి స్థానిక సమరానికి సై అంటున్నాడు. తన ఉద్యోగానికి రిజైన్ చేసి పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేస్తున్నాడు. గ్రామానికి చెందిన ఉడుతల భాస్కర్ యాదవ్ గ్రామ సర్పంచ్‌గా పోటీ చేస్తున్నాడు. భాస్కర్ వెనుక సామాజిక నేపథ్యం ఉంది.పేపర్ బాయ్ గా జీవితాన్ని ప్రారంభించి సాఫ్ట్ వెర్ వరకు ఎదిగిన ఆయన జీవితం ఎంతో మందికి ఆదర్శం. ఉన్నత విద్య, మెరుగైన ఉపాధి అవకాశాలు లభించినప్పటికీ.. తన సొంత గ్రామంలో నెలకొన్న సమస్యలు ఆయనను ప్రజాసేవ వైపు నడిపించాయి .గ్రామంలో తాగునీటి సమస్య, పారిశుద్ధ్యం, మెరుగైన రోడ్లు వంటి మౌలిక వసతుల కల్పనా కోసం రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు సహకారంతో సమస్యలను పరిష్కరణ చేసేందుకు ఒక వారధిగా పనిచేయాలని ఉద్దేశంతో సర్పంచ్‌గా పోటీ చేస్తున్నాడు. వాటిని పరిష్కరించేందుకు కేవలం అధికారిక నివేదికలకే పరిమితం కాకుండా క్షేత్ర స్థాయిలో నిలబడి అభివృద్ధి కోసం కృషి చేసేందుకు సర్పంచ్ బరిలో నిలిచాడు. యువత గ్రామ రాజకీయాల్లోకి రావడం ద్వారా పారదర్శకత, ఆధునిక ఆలోచనలు పెరిగి, గ్రామాభివృద్ధి వేగం పుంజుకుంటుందని ఆయన గట్టిగా నమ్ముతున్నారు. ఈ సాహసోపేతమైన నిర్ణయం ఇతర యువతకు కూడా స్ఫూర్తినిస్తుందని, పట్టణ జీవితంలోని భద్రతను వదులుకుని గ్రామ సేవకు అంకితమైన భాస్కర్ విజయం సాధించాలని గ్రామస్థులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

### CHANGE OF NAME

I, Mohammed Murtuza, S/o,Bollaram Hanmanna, R/o Koilkonda Village Mandal, Mahabubnagar Dist. Telangana, hereby declare that I have changed my Name from BOLLARAM SHIVA SHANKAR (Old Name) to MOHAMMED MURTUZA S/o BOLLARAM HANMANNA (New Name) for all future purposes.

### CHANGE OF NAME

I, Mohammed Mujtaba S/o Bollaram Hanmanna, R/o Koilkonda Village and Mandal, Mahabubnagar Dist. Telangana, hereby declare that I have changed my Name from BOLLARAM NARAYANA (Old Name) to MOHAMMED MUJTABA S/o BOLLARAM HANMANNA (New Name) for all future purposes.

## అభివృద్ధి లక్ష్యంగా బింగిదొడ్డిలో పుష్పావతి గోపాలకృష్ణ జోరుగా ప్రచారం



**ఐజ సూర్య న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా, అయిజ మండలం పరిధిలోని బింగిదొడ్డి గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రచారం ఊపందుకుంది. ఈ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ (బిజెపి) తరపున సర్పంచ్ అభ్యర్థిగా బరిలోకి దిగిన పుష్పావతి గోపాలకృష్ణ తన ప్రచారాన్ని జోరుగా సాగిస్తున్నారు. ప్రచారంలో భాగంగా ఆమె ఇంటింటికి తిరుగుతూ ప్రజలసమస్యలను తెలుసుకుంటున్నారు. ముఖ్యంగా, కేంద్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కోసం అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు క్షుణ్ణంగా వివరిస్తూ, వాటిని సద్వినియోగం చేసుకునేలా అవగాహన కల్పిస్తున్నారు. ఈ సందర్భంగా పుష్పావతి గోపాలకృష్ణ మాట్లాడుతూ, గతంలో సర్పంచ్ అభ్యర్థులుగా గెలుపొందిన అన్ని పార్టీల పాలకులు గ్రామ అభివృద్ధి కొరకు ఏ ఒక్కరూ కూడ కృషి చేయలేదని విమర్శించారు. అభివృద్ధి మాత్రం ఎక్కడి వేసిన గొంగడి అక్కడే ఉండిపోయిందని, ఈ విషయాన్ని గ్రామ ప్రజలు గమనించాలని కోరారు. గ్రామ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా బింగిదొడ్డిని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే నా లక్ష్యం. కేంద్ర నిధులను సక్రమంగా వినియోగించి గ్రామ రూపురేఖలను మారుస్తాం అని ఆమె హామీ ఇచ్చారు. ఈసారి బింగిదొడ్డి గ్రామంలో ఎంతమంది పోటీదారులు ఉన్నా, మార్పును కోరుకుంటున్న ప్రజలు బిజెపి పార్టీ అభ్యర్థిని పుష్పావతి గోపాలకృష్ణకి కేటాయించిన ఉంగరం గుర్తుకి ఓటు వేసి, అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆమె అభ్యర్థించారు.

## కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలి

### - మేడికొండ, పులికల్లు, బైనపల్లి గ్రామాల్లో షేక్షావలి ఆచారి ప్రచారం



**ఐజ సూర్య న్యూస్ :** నేపథ్యంలో, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మాస్టర్ షేక్షావలి ఆచారి మంగళవారం మేడికొండ, పులికల్లు, బైనపల్లి గ్రామాల్లో విస్తృతంగా పర్యటించారు. ఈ మూడు గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులను ఆయన కలిసి, వారి ప్రచార వ్యూహాలను, వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రచారంలో భాగంగా ఆయన గ్రామ పెద్దలు, ముఖ్య నాయకులతో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులకు మద్దతు తెలిపి, గ్రామ అభివృద్ధికి తోడ్పడాలని గ్రామ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. షేక్షావలి ఆచారి మాట్లాడుతూ, బుధవారం నుండి కార్యకర్తలంతా మరింత ఉత్సాహంగా ఇంటింటి ప్రచారం (డోర్ టు డోర్) నిర్వహించాలని దిశానిర్దేశం చేశారు. "ఎన్నికలు ముగిసేవరకు ఈ మూడు రోజుల పాటు ఎవ్వరూ కూడా సైలెంట్‌గా ఉండకూడదు. ప్రతి ఒక్క కార్యకర్త కష్టపడితేనే గ్రామ పంచాయతీ సర్పంచ్‌గా మన అభ్యర్థులు గెలుపొందే అవకాశాలు ఉంటాయి. ప్రతి ఒక్క కార్యకర్తను కలుపుకొని సమన్వయంతో ప్రచారం చేయాలి," అని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పాండురంగ సుందరాజు, తెలుగు వీరన్న, పులికల్లు దేవన్న, మేడికొండ అభిషేకం, బైనపల్లి ఆరోను, ఆయా గ్రామాల వార్డు సెంబర్లు, సర్పంచ్ అభ్యర్థులు మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆదరించండి అభివృద్ధి చేసి చూపిస్తాం : జ్యోతి శివరామకృష్ణ





**ఆత్మకూర్ /మేజర్ న్యూస్:** గ్రామపంచాయతీ ఎన్నికలలో సర్పంచ్ గా పోటీ చేస్తున్న బి జ్యోతి శివరామకృష్ణ ఆదరించండి, అభివృద్ధి చేసి చూపిస్తామని పేర్కొన్నారు. ఎన్నికల ప్రచార సందర్భంగా గ్రామంలో ప్రజల ఆదరణతో ప్రచారం కొనసాగిస్తున్నారు. గ్రామ అభివృద్ధి ప్రధాన లక్ష్యంగా పనిచేస్తామని తెలిపారు. గ్రామంలోని ప్రధాన సమస్యలలో లో లెవెల్ బ్రిడ్జ్ ఏర్పాటు, గ్రామంలో పాఠశాలకు స్థలం సేకరించడం జరిగిందని, పాఠశాల నిర్మాణానికి కృషి చేస్తామని తెలిపారు. గ్రామంలో సిసి రోడ్ల నిర్మాణం, డ్రైనేజీల నిర్మాణం, ప్రభుత్వ పథకాలు ప్రజల అందరికీ చేరే విధంగా కృషి చేస్తామని తెలిపారు. గ్రామ ప్రజలు మీ అమూల్యమైన ఓటును బ్యాటు గుర్తుపై వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా గ్రామ మాజీ సర్పంచ్ సరోజ రాఘవేందర్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మన్యం యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీ మెడలు వంచి తెలంగాణ సాధించిన ఘనత కేసీఆర్‌దే

- ఐజలో బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో విజయ దివస్
- ఆసరా పెంపు, మహిళా లక్ష్మి, స్కూటీలు ఎక్కడికెళ్లాయ్ అని కాంగ్రెస్ నేతలను అడగండి అని ప్రజలకు పిలుపునిచ్చిన బిఆర్ఎస్ నాయకులు



**ఐజ సూర్యన్యూస్:** తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియ మొదలైన చారిత్రక రోజు డిసెంబర్ 9ని పురస్కరించుకుని, అలంపూర్ నియోజకవర్గంలోని ఐజ మండల కేంద్రంలో భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం (బీఆర్ఎస్వీ) ఆధ్వర్యంలో విజయ దినోత్సవం వేడుకలు వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి, తెలంగాణ రాష్ట్ర సాధన నాయకులు కేసీఆర్ చిత్రపటానికి పాలతో అభిషేకం చేశారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర భారత రాష్ట్ర సమితి పార్టీ నాయకులు నాగర్ దొడ్డి వెంకట్రాములు ముఖ్య అతిథిగా వచ్చారు. భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం రాష్ట్ర నాయకులు మరియు జోగులాంబ గద్వాల జిల్లా సమన్వయకర్త కురువ పల్లయ్య కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. డిసెంబర్ 9 విజయ దినోత్సవం సందర్భంగా తెలంగాణ కూడలిలోని తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేసిన తర్వాత నాయకులు మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రకటన కేసీఆర్ పదకొండు రోజుల నిరాహార దీక్ష ఫలితమేనని స్పష్టం చేశారు. తెలంగాణ ఉద్యమ సారథి కేసీఆర్ స్వరాష్ట్రం కోసం నవంబర్ 29న దీక్ష చేపట్టి, డిసెంబర్ 9న కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియ మొదలుపెడుతున్నట్లు ప్రకటించేలా ఢిల్లీ పాలకులను ఒప్పించారని అన్నారు. తెలంగాణ ప్రజల ఆకాంక్ష నెరవేరడానికి మొదటి అడుగు పడిన చారిత్రకమైన రోజు డిసెంబర్ 9 అని వారు తెలిపారు. ముందుగా వీరులైన అమరవీరులకు ఘన నివాళులర్పించిన తరువాత, తెలంగాణ తల్లికి పాలాభిషేకం చేసి పూలమాల వేసి విజయ దినోత్సవం జరుపుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వంపై, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై నాయకులు తీవ్ర విమర్శలు చేశారు. తెలంగాణ తల్లిని మార్చిన దుర్మార్గుడు రేవంత్ రెడ్డి అని, కాంగ్రెస్ పెట్టిన విగ్రహం కాంగ్రెస్ పార్టీ తల్లే అని విమర్శించారు. తెలంగాణను వ్యతిరేకించిన వ్యక్తే ముఖ్యమంత్రి కావడం రాష్ట్ర దురదృష్టం. రాష్ట్రం ఏర్పడటం వల్లే ఇవాళ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా (పీసీసీ) మరియు ముఖ్యమంత్రిగా అవకాశం వచ్చాయి అని విమర్శించారు. భారత రాష్ట్ర సమితి మళ్లీ అధికారంలోకి రాగానే గాంధీ భవన్‌ను సకల గౌరవాలతో గాంధీ భవన్‌కు పంపుతామని అన్నారు. ప్రస్తుత ప్రభుత్వం ఇచ్చిన ఆరు హామీలలో అబద్ధాలు తప్ప అమలు జరిగింది ఏదీ లేదని నాయకులు ప్రశ్నించారు. ఆసరా పెంపు, మహిళా లక్ష్మి, స్కూటీలు అమలు కాలేదని, మంచి రోజులు పూర్తయినా తులం బంగారం ఊసే లేదని ఎద్దేవా చేశారు. పేదలకు చదువు, వైద్యం అందేలా కృషి చేసిన గొప్ప నాయకుడు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ గారేనని అన్నారు. తెలంగాణ వచ్చుడో, కేసీఆర్ చచ్చుడో అనే పట్టుదలతో కేసీఆర్ దీక్షను ప్రారంభించారని గుర్తు చేస్తూ, తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా నాలుగు కోట్ల ప్రజలు స్వేచ్ఛతో ఊపిరి పీల్చుకోవాలని కృషి చేసిన వ్యక్తి కేసీఆర్ అని అన్నారు. ఉద్యమ ధైర్యం, వీరుల త్యాగ ఫలం, విద్యార్థులు, నిరుద్యోగులు, యువత, సబ్బండ వర్గాల ఉమ్మడి శ్రమతోనే తెలంగాణ రాష్ట్రం కల సాకారం అయిందని, ఏనాటికైనా తెలంగాణ రాష్ట్రానికి కేసీఆర్ ఏ రక్ష అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రాజు, రామన్న, ఆంజనేయులు మరియు విద్యార్థి నాయకులు రమేష్, రవి, నరేష్, భీముడు, మహేష్, రంగస్వామి మొదలైనవారు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పియూ విద్యార్థి రవికి ఆర్చరీలో బంగారుపతకం



**మహబూబ్‌నగర్ పియు సూర్య న్యూస్ :** పాలమూరు యూనివర్సిటీలో బ్యాచిలర్ ఆఫ్ టెక్నాలజీ సి ఎస్ ఎమ్‌లో మొదటి సంవత్సరం చదువుతున్న రమావత్ రవికుమార్ రాష్ట్ర స్థాయిలో ఆర్చరీ పోటీలు జూనియర్స్ అండ్ సీనియర్స్ లెవెల్స్‌లో పాల్గొని సీనియర్స్ లెవెల్లో బంగారు పతకాన్ని సాధించాడు. జూనియర్స్ లెవెల్లో కాంస్య పతకాన్ని సాధించి పాలమూరు యూనివర్సిటీకి ఒక గుర్తింపు తెచ్చాడు. ఈ క్రీడల్లో పాల్గొన్న రామావత్ రవికుమార్ గతంలో కూడా అనేక ఈవెంట్లలో పాల్గొని అనేక బహుమతులను పొందాడు. రాష్ట్ర స్థాయిలో జరిగినటువంటి పోటీలలో పాల్గొని బంగారు పతకాన్ని సాధించి జాతీయ స్థాయికి ఎంపికైనందుకు పాలమూరు యూనివర్సిటీ ఉపకులపతి ప్రొఫెసర్ జి ఎన్ శ్రీనివాస్ రవి కుమార్ను మంగళవారం ప్రత్యేకంగా అభినందించి గోల్డ్ మెడలను అందించాడు . శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పి రమేష్ బాబు, అకాడమిక్ ఆడిట్ సెల్ డైరెక్టర్ డాక్టర్ ఎన్ చంద్ర కిరణ్, పీజీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ డి మధుసూదన్ రెడ్డి, ఇంజనీరింగ్ విభాగ అధిపతి డాక్టర్ పి రామరాజు, యూనివర్సిటీ ఫిజికల్ డైరెక్టర్ డా.వై. శ్రీనివాస్ రామావత్ రవికుమార్ను ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా పాలమూరు యూనివర్సిటీ ఉపకులపతి ప్రొఫెసర్ జిఎన్ శ్రీనివాస్ మాట్లాడుతూ భవిష్యత్తులో రామావత్ రవికుమార్ కు మంచి భవిష్యత్తు ఉంటుందని ఈయన ఏ క్రీడల్లో పాల్గొన్న ఈ విద్యార్థికి అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తారని అన్నారు. ఈ పోటీల్లో పాల్గొన్న రమావత్ రవికుమార్ బంగారు పథకాన్ని సాధించడం ఎంతో సంతోషంగా ఉందని అదేవిధంగా పాలమూరు యూనివర్సిటీ ఉపకులపతి తనకు అన్నిరకాల సహాయ సహకారాలు అందిస్తారని చెప్పినందుకు ఉపకులపతి కి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు.

## తొలి విడత పోలింగ్‌కు సర్వం సిద్ధం

- ఈ నెల 11న 5మండలాల్లో మొదటి దశ ఎన్నికలు
- 5 గ్రామ పంచాయితీల సర్పంచి, 104 వార్డు మెంబర్లు ఏకగ్రీవం
- మిగిలిన 82గ్రామ పంచాయితీ సర్పంచులు, 675వార్డు మెంబర్ల ఎన్నికలు
- పారదర్శకత, పకడ్బందీ ఏర్పాట్లే లక్ష్యం : జిల్లా ఎన్నికల అథారిటీ ఆదర్శ్ సురభి



**సూర్య, వనపర్తి ప్రతినిధి :** జిల్లాలో మొదటి విడత గ్రామ పంచాయతీ ఎన్నికల ను ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎన్నికల అథారిటీ ఆదర్శ్ సురభి తెలియజేశారు. డిసెంబర్ 11న జరిగే మొదటి దశ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని మంగళవారం రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పోలింగ్ ముందు రోజు, పోలింగ్ రోజు, పోలింగ్ తర్వాత చేపట్టాల్సిన ఏర్పాట్లు, తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన కల్పించి పలు సూచనలు చేశారు. జిల్లాలో నిర్వహించనున్న మొదటి విడత 5 మండలాల్లో 87 గ్రామ పంచాయతీలు, 780 వార్డులకు గాను.... 5 గ్రామ పంచాయతీల సర్పంచి,104 వార్డు మెంబర్లు ఏకగ్రీవంగా ఎన్నిక కాగా.. మిగిలిన 82 గ్రామ పంచాయతీ సర్పంచులు, 675 వార్డు మెంబర్ల ఎన్నికలను పారదర్శకంగా సజావుగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. మొదటి విడత ఎన్నికలు నిర్వహించనున్న 5 మండలాల్లో సాయంత్రం 5 గంటల నుండి ప్రచార పర్వం ముగుస్తుందని, అంతేకాకుండా అన్ని వైన్ షాపులు ఎన్నికల ప్రక్రియ ముగిసే వరకు మూసివేయించడం జరుగుతుందన్నారు. ఎన్నికల ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు అన్ని పార్టీలు సహకరించాలన్నారు. ఇప్పటికే ప్రిపోల్ ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని, డిస్ట్రిబ్యూషన్ సెంటర్లలో పోలింగ్ సిబ్బందికి అవసరమైన పోలింగ్ మెటీరియల్, బ్యాలెట్ బాక్సుల పంపిణీ, రూట్ వారిగా సిబ్బంది తరలింపు వంటి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. పోలింగ్ రోజు పోలింగ్ మేనేజ్మెంట్ పై పోలింగ్ సిబ్బందికి పూర్తి స్థాయి శిక్షణ ఇవ్వడం జరిగిందని తెలిపారు.

**ఎన్నికలు సజావుగా జరిగేలా చర్యలు :** ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు 936 మంది ప్రిసైడింగ్ ఆఫీసర్లు,1189 ఒ.పి.ఒలు వెరసి 2125 మంది సిబ్బందిని మూడవ ర్యాండమైజేషన్ ద్వారా ఆయా గ్రామ పంచాయతీలకు కేటాయించినట్లు తెలిపారు. బుధవారం ఉదయం 9.00 గంటల వరకు పోలింగ్ సిబ్బంది డిస్ట్రిబ్యూషన్ సెంటర్లకు చేరుకొని పోలింగ్ మెటీరియల్ తీసుకొని సాయంత్రం 5 గంటల లోపు కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు చేరుకునే విధంగా రూట్ వారిగా బస్సులు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. డిసెంబర్ 11న ఉదయం 7 గంటల నుండి పోలింగ్ ప్రారంభించి మధ్యాహ్నం 1.00 గంట వరకు పూర్తి చేసుకొని అనంతరం అదే రోజు అక్కడే లెక్కింపు పూర్తి చేసి ఫలితాలు ప్రకటించే విధంగా సిబ్బందికి శిక్షణ ఇవ్వడంతో పాటు తగిన ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. అదేరోజు ఉప సర్పంచ్ ఎన్నిక నిర్వహించేందుకు నోటీస్ జారి చేసే విధంగా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.

## పెరపళ్ళలో పేట బిజెపి నాయకుల ప్రచారం

### - పాల్గొన్న కేంద్ర ప్రభుత్వ సహాయ న్యాయవాది రఘువీర్ యాదవ్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్:** నారాయణపేట మండలం పేరపళ్ళ గ్రామ పంచాయతీ ఎన్నికల్లోభారతీయ జనతా పార్టీ బలపరిచిన జీకే నరసింహులు యాదవ్, పంచాయతీ మెంబర్ అభ్యర్థుల తరఫున మంగళవారం నారాయణపేట బిజెపి నాయకులు విస్తృతప్రచారం నిర్వహించారు. గ్రామాల అభివృద్ధి కేంద్ర ప్రభుత్వం ద్వారానే జరుగుతుందనీ ఓటర్లకు విన్న వించారు.రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటి వరకు ఒక్క రూపాయి నిధులు ఇవ్వలేదని వివరించారు. ఎంపి డికే అరునమ్మ సహకారంతో అభివృద్ధి చేసుకునేందుకు బిజెపి బలపరిచిన అభ్యర్థు లను గెలిపించాలని కోరారు. మాజీ కేంద్ర ప్రభుత్వం సహాయ న్యాయవాది రఘువీర్ యాదవ్ జిల్లా కోశాధికారి సిద్ధి వెంకట్ రాములు, సీనియర్ నాయకులు శ్యాంసుందర్ గౌడ్ ,మాజీ కౌన్సిలర్ గోపాల్ యాదవ్, సర్పంచ్ అభ్యర్థి గొల్ల నర్సింహులు యాదవ్, బోయిని రాములు,నర్సింలు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అభివృద్ధి చేసి ఓట్లు అడుగుతున్న

### - సర్పంచ్ అభ్యర్థి కర్రోళ్ల స్వప్న విజ్ఞప్తి



**గోపాలపేట సూర్య :** గోపాలపేట మండల కేంద్రంలో అభివృద్ధి చేసి ఓట్లు అడుగుతున్నానని కర్రోళ్ల స్వప్న భాస్కర్ గ్రామ ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నట్లు తెలిపారు గతసర్పంచ్ ఎన్నికల్లో ఓటమిపాలైనప్పటికీ ప్రజలకు అందుబాటులో ఉంటూ ఏ సమస్యను వచ్చిన ఆదుకున్నానని మృతి చెందిన ప్రతి కుటుంబానికి 5000 రూపాయలు చొప్పున ఆర్థిక సహాయం చేశానని కరోనా సమయంలో 24 గంటలు సేవలో ఉన్న ప్రభుత్వ ఉద్యోగులకు అన్నదానం చేశామని వేసవి కాలంలో చల్లని మజ్జిగ కేంద్రం ఏర్పాటు చేయడం ప్రమాద బాధితులకు హాస్పిటల్‌కి వెళ్లి మెరుగైన వైద్యం అందించేందుకు ఆర్థిక సహాయం చేయడం వంటి పలు కార్యక్రమాలు చేపట్టానని మీ ఆశీర్వాదం ఉంటే గ్రామ అభివృద్ధి కోసం మరింత కృషి చేస్తానని కర్రోళ్ల స్వప్న ప్రజలకు విజ్ఞప్తి చేశారు

## చిట్యాల గ్రామ పంచాయతీలో బీఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించాలి



**వనపర్తి ప్రతినిధి** :వనపర్తి మండలం చిట్యాల గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి. గౌరగళ్ళ శోభను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ నాయకులు, మాజి సర్పంచులు భాను ప్రకాష్ రావు, విష్ణు వర్ధన్ రావులు పిలుపు నిచ్చారు.మంగళవారం చిట్యాల గ్రామ పంచాయతీలో బీఆర్ఎస్ సర్పంచు అభ్యర్థి గౌరగళ్ళ శోభతో కలిసి గ్రామంలో ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి బీఆర్ఎస్ హయాంలో చేసిన అభివృద్ధిని వివరించారు.బీఆర్ఎస్ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాల్సిన అవసరం అందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించండి

### - సర్పంచ్ అభ్యర్థి నంచర్ల రజిత రామ్ ప్రసాద్



**కోయిలకొండ సూర్య న్యూస్:** మండలంలో ఉన్న తిరుమలంపల్లి గ్రామపంచా యతీలో ఉన్న ప్రజలు కత్తెర గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని సర్పంచ్ అభ్యర్థి రజిత రాంప్రసాద్ తెలిపారు. మంగళవారం మండలంలో ఉన్న తిరుమల పల్లి గ్రామపంచాయతీ లోని ఉన్న ప్రతి వీధిలో ఉన్న ఇంటింటికి తిరిగి కత్తెర గుర్తుకు ఓటు వేయాలని ప్రచార కార్యక్రమం జోరుగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి మాట్లాడుతూ, ప్రజలకు నిరంతరం అందులో బాటులో ఉండి ఏ సమస్య వచ్చిన పరిష్కరించడానికి తమ వంతు కృషి చేస్తానని ఆమె తెలియజేశారు. ప్రజలకు సేవ చేయడమే నా లక్ష్యమని ఆమె తెలియజేశారు. అదేవిధంగాగ్రామంలో ఉన్న ప్రజలందరూ ఆదరించి ఓటు వేసి గెలిపించాలని ఆమె కోరారు.

## అధికార పార్టీకి ఓటెయ్యండి... అభివృద్ధికి బాటలు వేయండి

### - ఎనిమిది హామీల అమలుకు 24 గంటలు పనిచేస్తా

### - మణికొండ కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి జంగం సురేఖ సుధాకర్ సగర



**పాలమూరు సూర్యన్యూస్:** గ్రామ మౌలిక సమస్యలు పరిష్కారం చేసుకునేందుకు అధికార పార్టీకి ఓటు వేసి అభివృద్ధికి బాటలు వేసుకోవాలని మణికొండ గ్రామపంచాయతీ కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి జంగం సురేఖ అన్నారు. మంగళవారం ఆమె గ్రామంలోని పలు కాలనీల్లోని కుటుంబాలను, ప్రజలను కలిసి బ్యాటు గుర్తును చూపిస్తూ ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అధికార పార్టీతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని గమనించాలని కోరారు. గ్రామ అభివృద్ధి కోసం ఇచ్చిన 8 హామీలు అమలు చేసేందుకు 24 గంటలు అందుబాటులో ఉంటానని తెలిపారు. అంగన్వాడి భవనం, దేవాలయ కమ్యూనిటీ హాలు, ఆర్టీసీ బస్సు సౌకర్యం మహిళా సమైక్య భవనం లైబ్రరీ సిసి రోడ్లు హెల్త్ గ్యారెంటీ అమలు చేసేందుకు ప్రభుత్వంతో అత్యధిక నిధులు తీసుకువస్తానన్నారు. పిలిస్తే పలికే వ్యక్తిగా ముందుకొచ్చానని, మీ అమూల్యమైన ఓటును బ్యాట్ గుర్తుపై వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

## కె.సి.ఆర్ దీక్షా వల్లే తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది

### - బిఆర్ఎస్ టౌన్ అధ్యక్షుడు దిలీప్ కుమార్ రెడ్డి



**పెబ్బేరు సూర్య న్యూస్ :** తెలంగాణ ప్రకటన డిసెంబర్ 9 న విజయ దివాస్ సందర్భంగా పెబ్బేరు మున్సిపల్ కేంద్రం లో మంగళవారం. సుభాష్ చౌరస్తా లో బిఆర్ఎస్ టౌన్ అధ్యక్షుడు. దిలీప్ కుమార్ రెడ్డి. మండల పార్టీ అధ్యక్షుడు వనం రాములు ఆధ్వర్యంలో తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేశారు. టౌన్ అధ్యక్షుడు దిలీప్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ కె.సి.ఆర్ సచ్చేడో తెలంగాణ వచ్చాడో అంటూ నవంబర్29 నుండి డిసెంబర్ 9 వరకు చేసిన ఆమరణ దీక్షతో కేంద్రం తెలంగాణ ప్రకటన చేసిందని కె.సి.ఆర్ రణబేరీ, ఆత్మార్పణకు సంకల్పించిన రోజు కాబట్టి డిసెంబర్9నీ విజయ దివాస్ గా జరుపుకుంటున్నామని ఆయన అన్నారు. డిసెంబర్9తర్వాత ఎన్నో ఒడిదొడుకులు, నిర్బంధాలు ఎదుర్కొని కె.సి.ఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి అభివృద్ధిలో అగ్రభాగాన నిలిపారని ఆయన కొనియాడారు. దేశ చిత్రపటంలో మాయమైన తెలంగాణ రాష్ట్రాన్ని దేశానికి దిక్సూచిగా మార్చిన ఘనత కె.సి.ఆర్ దే అన్నారు. తెలంగాణ కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలను ఆంధ్రకు తాకట్టు పెట్టేవిధంగా రేవంత్ రెడ్డి పాలన ఉన్నదని అన్నారు కె.సి.ఆర్ ఆమరణ దీక్ష, అమరవీరుల త్యాగాల వల్ల వచ్చిన రాష్ట్రం నేడు తిరోగమన దశలో ఉందని ఇది భావితరాలకు ప్రమాదకరం అని ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణలో సుపరిపాలన కావాలంటే మళ్ళీ కె. సి.ఆర్ సర్కార్ రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమములో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కర్రె స్వామి. మ్మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ విశ్వరూపం. ఎద్దుల సాయినాథ్. బాలస్వామి. వేణుగోపాల్. నాగరాజు. గోనెల రఘు. బిసన్న. కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఓటుకు నోటు లేకుండా గెలుపు సాధ్యమేనా ?

### - సామాజిక కార్యకర్త హెచ్. నర్సింహా



**ఊట్కూర్ సూర్య న్యూస్ :** దేశంలో గల్లీ నుంచి ఢిల్లీ వరకు ఎన్నికలంటే డబ్బుల పండుగగా మారిపోయింది. డబ్బు ఖర్చు చేయకుండా ఎన్నికల్లో గెలవడం అసాధ్యమని చాలా మంది బహిరంగంగానే అంటున్నారు. ఓటర్లకు నోట్ల కట్టలు ఇవ్వడం, ఓటుకు నోటు అలవాటు చేయడం ఇవన్నీ రాజకీయ పార్టీలే వ్యవస్థీకృతంగా ప్రారంభించాయి. సభల్లో ఓటుకు నోటు తీసుకోవద్దు అని చెప్పే నాయకులు, రాత్రివేళ గుట్టుచప్పుడు కాకుండా ఓట్ల కోసం డబ్బులు పంచడం మన దేశంలోని వాస్తవం. కొంతమంది నాయకులు డబ్బులు ఇచ్చి గెలిచిన తరువాత మా పనులు చేసి పెడతారు, కాబట్టి డబ్బు తీసుకోవడం తప్పు కాదు అంటారు. అలాంటి భావజాలమే ప్రజాస్వామ్యాన్ని బలహీనపరుస్తోంది. ఓటుకు నోటు తీసుకోవడం ఓటరుని తప్పు అయితే, డబ్బు పంచడం పోటీదారుని పెద్ద తప్పు. ఇద్దరూ మారితేనే మంచి పరిపాలనకు మార్గం ఏర్పడుతుంది. కొన్ని చోట్ల డబ్బులు ఎవరు ఇచ్చినా తీసుకోండి, కానీ ఓటు మాత్రం మాకు వేయండి అని బహిరంగంగా చెప్పే అభ్యర్థులు కనిపిస్తున్నారు. ఇటువంటి వారిని ప్రజలు ఖచ్చితంగా నిరాకరించాలి. ఎన్నికల కమిషన్ కూడా అలాంటి అభ్యర్థులపై కఠిన చర్యలు తీసి, పోటీ హక్కును రద్దు చేసేలా నిబంధనలు పెట్టాలి. సరైన అభ్యర్థిని ఎన్నుకునే బాధ్యత ఓటరుదే. ఓటును అమ్ముకోవడం అభివృద్ధిని అమ్ముకోవడమే. గ్రామాలు, పట్టణాలు, రాష్ట్రాలు అభివృద్ధి చెందాలంటే ఓటుకు నోటు అనే వ్యాధి పోవాలి. డబ్బు లావాదేవీలు లేకుండా ఎన్నికలు జరిగితేనే నిజమైన ప్రజాస్వామ్యం నిలబడుతుంది. అప్పుడే అభివృద్ధి మూడు పువ్వులు ఆరు కాయలు లా వికసిస్తుంది.

## నాకు ఒక్క అవకాశం ఇవ్వండి గ్రామ అభివృద్ధికి కృషి చేస్తా

### - చిన్నదన్వాడ సర్పంచ్ అభ్యర్థి రఘునందన్ రెడ్డి



**రాజోలి సూర్య న్యూస్:** రాజోలి మండలం చిన్న ధన్వాడ గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేసినటువంటి రెడ్డి గారి రఘునందన్ రెడ్డి గ్రామ ప్రజలను ఒక్కసారి అవకాశం ఇవ్వండి అంటూ ఇంటింటికి తిరిగి ప్రచారం చేశాడు ఈ సందర్భంగా రఘునందన్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాభివృద్ధికి కృషి చేస్తాను గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాము. సిసి రోడ్లు.డ్రైనేజీ వ్యవస్థ మరియు పారిశుధ్య కార్యక్రమాలు రైతులకు అండదండగా ఉంటాను వృద్ధులకు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తాను విద్యార్థులకు అవసరమైన విద్య కు తోడ్పడుతాను మహిళలకు ఒక అన్న లాగానే తోడుంటాను కావున సర్పంచ్ అభ్యర్థిగా నన్ను ఒక్కసారి గెలిపించి నా గుర్తు ఉంగరం గుర్తు కు ఓటు వేసి నన్ను భారీ మెజారిటీతో సర్పంచ్ గా గెలిపించగలరని గ్రామ ప్రజలను కోరుకున్నాడు.

## కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించండి

### - నియోజకవర్గ యువజన నాయకులు వేణు గౌడ్



**ఆత్మకూరు/వేజర్ న్యూస్:** ఆత్మకూరు మండలం దేవరపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి వెంకటేశ్వరమ్మ సతీష్ గారిని బ్యాట్ గుర్తుకు ఓటు వేసి అత్యధికంగా మెజార్టీతో గెలిపించాలని మక్తల్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు వేణు గౌడ్ కోరారు. ఈ సందర్భంగా గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధిని తెలియజేస్తూ ఓటును అభ్యర్థించారు. కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలు ప్రతి ఒక్కరికి చేరే విధంగా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రహమతుల్లా, నియోజకవర్గ యువజన సంఘం నాయకులు తులసిరాజు, ఆత్మకూరు పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు నల్లగొండ శ్రీనివాసులు, నరేష్, శ్రీను గ్రామ పెద్దలు ,యువకులు, తదితరులు పాల్గొన్నారు.

## శాంతియుత ఎన్నికలకు ఎన్నికల నిబంధనలు పాటించాలి జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్

**నారాయణపేట టౌన్ సూర్య న్యూస్ :** స్థానిక సంస్థల ఎన్నికలు శాంతియుతంగా, స్వేచ్ఛగా, పారదర్శకంగా జరిగేందుకు ప్రతి పౌరుడు, ప్రతి అభ్యర్థి బాధ్యతతో వ్యవహరించాలని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఒక ప్రకటనలో కోరారు. ప్రజాస్వామ్య పండు గగా భావించే ఎన్నికలు ఎలాంటి అశాంతి, ఉద్రిక్తతలు లేకుండా సాగేందుకు నిబంధ నలు పాటించడం అత్యంత అవసరమని తెలిపారు. రాత్రివేళ గుంపులుగా తిరగడం, మద్యం సేవించి గొడవలకు దిగడం, ఓటర్లను బెదిరించడం, డబ్బు లేదా బహుమతులతో ఓట్లను ప్రభావితం చేయడం వంటి చర్యలు తీవ్ర నేరాలుగా పరిగణించి నిర్బంధంగా కేసులు నమోదు చేస్తామని స్పష్టం చేశారు. సోషల్ మీడియాఆన్‌లైన్‌లో తప్పు డు వార్తలు, రెచ్చగొట్టే పోస్టు లు, ద్వేషపూరిత వ్యాఖ్యలు, వీడియోలను షేర్ చేయడం ఎన్నికల వాతావరణాన్ని ఉద్రిక్తం చేసే చర్యలుగా భావిస్తామని, అటువంటి సోషల్ మీడియా దుర్వినియో గం జరిగితే ఐటి చట్టం కింద కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎన్నికల ప్రక్రియలో ఏవైనా అనుమానాస్పద కదలికలు, అనుచిత ప్రభావం, బెదిరింపులు గమనించిన వెంటనే డయల్ 100 నెంబర్ లేదా జిల్లా కంట్రోల్ రూమ్ 8712670399 కు కాల్ చేయాలని ప్రజలను కోరారు. ఎన్నికల కాలంలో నమోదైన ఏదైనా క్రిమినల్ కేసులు భవిష్యత్తులో ఉద్యోగాలు, పాస్‌పోర్ట్, విదేశీ అవకాశాలపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉందని ఎస్పీ తెలిపారు. అభ్యర్థులు, ప్రచార బృందాలు అనుమతుల్లో పేర్కొన్న పరిమితుల్లోనే ర్యాలీలు, సమావేశాలు నిర్వహించాలని, కులం లేదా మతాన్ని ప్రాతిపదికగా చేసుకుని చేసే ప్రచారం పూర్తిగా నిషేధమని పేర్కొన్నారు. రాత్రివేళ సౌండ్ సిస్టమ్స్ వాడరాదని, ప్రచార వాహనాల వివరాలు, ప్రచార పత్రాలు తనిఖీకి సిద్ధంగా ఉంచుకోవాలని సూచిం చారు. నిబంధనలు ఉల్లం ఘించిన పక్షంలో కేసులు నమోదు చేయడంతోపాటు, అభ్యర్థిత్వం రద్దు చెందే అవకాశమూ ఉంటుందని స్పష్టం చేశారు. 50,000 రూపాయలకంటే ఎక్కువ నగదు తీసుకెళ్లేవారు తప్పనిసరిగా దానికి సంబంధించిన ఆధారాలు వెంట పెట్టుకోవాలని, లేనిపక్షంలో నగదు సీజ్ చేయబడుతుందని తెలిపారు. ఎన్నికలు శాంతియుతంగా, స్వేచ్ఛగా, పారదర్శకతతో సాగేందుకు ప్రజల సహకారం అత్యంత ముఖ్యమని ఎస్పీ పునరుద్ఘాటించారు. సెక్షన్ 163 బి.ఎన్.ఎస్.ఎస్. యాక్ట్ అమలు గ్రామ పంచాయతీ మొదటి విడత ఎన్నికలు డిసెంబర్ 11న జరగనున్న నేపథ్యంలో, కోస్గి, గుండు మల్, కొత్తపల్లి, మద్దూర్ మండలాల్లో డిసెంబర్ 9న సాయంత్రం 5 గంటల నుండి ఫలితాలు ప్రకటించే వరకు సెక్షన్ 163 బి.ఎన్.ఎస్.ఎస్. యాక్ట్ అమల్లో ఉంటుందని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ ఆంక్షల కాలంలో నలుగురికి మించి గుంపులుగా చేరడం పూర్తిగా నిషేధం. ఎన్నికల వాతావరణాన్ని ఉద్రిక్తం చేసే రెచ్చగొట్టే వ్యాఖ్యలు, కవ్వింపు చర్యలు, గొడవలకు దారితీసే ప్రవర్తన ఏదైనా చోటుచేసుకున్నట్లయితే వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎన్నికల సమయంలో ఊరేగింపులు, ర్యాలీలు, సమావేశాలు చట్టపరమైన అనుమతిలేకుండా చేపట్టకూడదని, పోలింగ్ కేంద్రాలకు ఒక కిలోమీటర్ పరిధిలో కర్రలు, కత్తులు, తుపాకులు లేదా ఎలాంటి మారణాయుధాలతో సంచరించడం పూర్తిగా నిషేధమని జిల్లా ఎస్పీ స్పష్టం చేశారు. తాత్కాలిక నిర్మాణాలు అయిన షామియానాలు, పందిళ్లు ఏర్పాటు చేయడానికి కూడా అనుమతి తప్పనిసరి అని చెప్పారు. మైకులు, లౌడ్‌స్పీకర్ల ద్వారా పాటలు ప్రసారం చేయడం, సభలు నిర్వహించడం, ప్రజలను ఒక వర్గం మీద మరొక వర్గం మీద రెచ్చగొట్టే విధంగా ప్రసంగాలు చేయడం నిషేధమని తెలిపారు. ఎన్నికల సమయంలో చట్టబద్ధమైన అధికారాన్ని ధిక్కరించే విధమైన ప్రకటనలు, ప్లకార్డులు, గుర్తులు ప్రదర్శించడం కూడా చట్టవ్యతిరేకమని పేర్కొన్నారు. డ్రై డే అమలు: ఎన్నికల సందర్భంగా శాంతి భద్రతలు కాపాడేందుకు, విభేదాలు లేకుండా పోలింగ్ ప్రశాంతంగా సాగేందుకు డిసెంబర్ 9 సాయంత్రం 5 గంటల నుండి ఎన్నికలు ముగిసి ఫలితాలు వెలువడే వరకు ఆయా మండలాల్లో మద్యం విక్రయాలను పూర్తిగా నిలిపివేయాలని జిల్లా ఎస్పీ తెలిపారు. ప్రజలు, అభ్యర్థులు నిబంధనలు గౌరవించి పోలీసులకు సహకరిస్తే ఎన్నికలు మరింత ప్రశాంతంగా సాగుతాయని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు.



## సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన : సీఐ శివశంకర్, ఎస్ఐ రాజు

**దామరగిద్ద సూర్య న్యూస్ :** మండల పరిధిలోని గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో మండలంలోని గడిమున్కన్పల్లి, క్యాతన్ పల్లి, మొగల్ మడక, కాన్ కుర్తి గ్రామాల్లోని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను నారాయణపేట సీఐ శివశంకర్, ఎస్ఐ రాజు బుధవారం నాడు ప్రత్యక్షంగా సందర్శించి పరిశీలించారు. సమస్యాత్మకంగా గుర్తించిన ఈ పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికల నాడు ఎటువంటి అంతరాయాలు లేదా అవాంఛనీయ పరిస్థితులు చోటుచేసుకోకుండా ముందస్తుగా అవసరమైన భద్రతా ఏర్పాట్లు, పోలీస్ మొవ్‌మెంట్ ప్లాన్, సిబ్బంది డిప్లోయ్‌మెంట్, సర్వైలెన్స్ పరమైన అంశాలను అధికారులు సూక్ష్మంగా పరిశీలించారు. అదనంగా, పోలింగ్ కేంద్రాల పరిసరాల్లో రాకపోకలు సజావుగా సాగేందుకు మార్గదర్శకాలు పోలింగ్ రోజు స్థానిక పోలీస్ సిబ్బందికి ప్రత్యేక సూచనలు సేకరించారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు కావడంతో పహారా బందోబస్తును పెంచడం, స్ట్రైకింగ్ ఫోర్స్ సిద్ధంగా ఉండడం, ఫ్లైయింగ్ స్క్వాడ్‌లతో సమన్వయం వంటి కీలక చర్యలను అమలు చేస్తున్నామని తెలిపారు. ఎన్నికలు శాంతియుతంగా, స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు అన్ని విధాలుగా చర్యలు తీసుకుంటున్నామని సీఐ తెలిపారు.



## సిఐటియు రాష్ట్ర వర్కింగ్ కమిటీ మెంబర్‌గా నల్లవెల్లి కురుమూర్తి

**పాలమూరు సూర్య న్యూస్:** మెదక్ పట్టణంలో ఈనెల 7 నుండి 9 వరకు జరిగిన సిఐటియు తెలంగాణ రాష్ట్ర ఐదో మహాసభల్లో జిల్లాకు చెందిన నల్లవెల్లి కురుమూర్తి సిఐటియు రాష్ట్ర వర్కింగ్ కమిటీ సభ్యులుగా ఎన్నికయ్యారు. మహబూబ్నగర్ జిల్లా సిఐటియు కార్యదర్శిగా పనిచేస్తూ, ఉద్యోగులు కార్మికులు, ప్రజా సమస్యలపై రాజు లేని పోరాటాలు చేస్తున్న నల్లవెల్లి కురుమూర్తి రాష్ట్రస్థాయిలో ఎన్నిక కావడం పట్ల ఆ సంఘం జిల్లా సీనియర్ నాయకులు కిల్లే గోపాల్, వీరాంజనేయులు, వి కురుమూర్తి, ఆకుల వెంకటేష్,బి చంద్రకాంత్, ఆ సంఘం నాయకులు మంగళవారం ఒక ప్రకటనలో అభినందనలు తెలిపారు. జిల్లాలో సంఘటిత అసంఘటిత పారిశ్రామిక రంగాల్లో కార్మిక వర్గాన్ని ఐక్యం చేసి పోరాటాలు నిర్మించాలని కోరారు.



## ఎన్నికల ఏర్పాట్లను పరిశీలించిన అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్

**నవాబు పేట్ సూర్యన్యూస్:** మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీ ఎన్నికల ఏర్పాట్లను జిల్లా అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ మంగళవారం పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాలను అధికారులు ఖచ్చితంగా పాటించాలని, మండల వ్యాప్తంగా ప్రతి గ్రామంలో ఎన్నికలను శాంతియుతంగా నిర్వహించేలా చర్యలు చేపట్టాలని,శాంతి భద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా జాగ్రత్త చర్యలు చేపట్టాలని,ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రాల వద్ద బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పత్రాలు సరిగ్గా ఉన్నాయా లేవా అని ఎన్నికల సిబ్బంది సరిచూసుకోవాలని ఆయన అన్నారు. అదనపు కలెక్టర్ వెంట మండల ఎన్నికల నిర్వహణ అధికారి జయరాం నాయక్,ఇన్చార్జి తహసీల్దార్ మురళి, ఎంపీఓ భద్రూ నాయక్, ఎంఈఓ నాగ్యా నాయక్,డిటి సువర్ణ,ఏఈ కురుమూర్తి, ఎన్నికల సిబ్బంది తదితరులు ఉన్నారు.



## పోలింగ్ సామాగ్రి పరిశీలన

**ఆత్మకూరు/ మేజర్ న్యూస్:** ఆత్మకూరు పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయం నందు మంగళవారం ఈ నెల 14న జరగనున్న ఎన్నికల సందర్భంగా పోలింగ్ డబ్బాలను అధికారులు పరిశీలించి సంసిద్ధత చేశారు. ఈ సందర్భంగా ప్రతి బాక్స్ కు పోలింగ్ బూత్ నెంబర్ తో కూడిన సామాగ్రిని ఉంచడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి శ్రీపాద మండల పంచాయతీ అధికారి శ్రీరామ్ రెడ్డి కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## కొత్తకోట పోలీస్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ: సునిత రెడ్డి, ఐపీఎస్

**- కేసుల్లో సీజ్ అయిన వాహనాల క్రమబద్ధీకరణపై ఎస్పీ ఆదేశాలు**
**- పోలీస్టేషన్ పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచన**
**- పోలీస్టేషన్ను పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవాలి.**

**కొత్తకోట సూర్య:** మంగళవారం రోజు ఉదయం వనపర్తి జిల్లా ఎస్పీ సునిత రెడ్డి, ఐపీఎస్. కొత్తకోట పోలీస్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టేషన్ ప్రాంగణం, రిసెప్షన్, లాకప్, రికార్డు గదులను, కేసుల్లో సీజ్ అయి పోలీస్టేషన్లో ఉన్నవాహనాలను పోలీస్టేషన్ పరిసరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్టేషన్ అనేది ప్రజలకున్న మొదటి నమ్మకం. ఇక్కడికి అడుగు పెట్టిన పౌరుడు ముందుగా స్టేషన్ రూపం చూస్తాడు, తర్వాత పోలీసు సేవను చూస్తాడు. పరిశుభ్రతలో రాజీ ఉండకూడదని పనిఒత్తిడి ఎంత ఉన్నా, స్టేషన్‌ను శుభ్రంగా ఉంచడం ప్రతి ఒక్కరి విధని అలాగే నేర నిరోధం కేవలం నేరస్థుడిని పట్టుకోవడంలోనే కాక, కేసులకు సంబంధించిన అన్ని సాక్ష్యాలను సమగ్రంగా కాపాడడంలో ఉందని ఎస్పీ గారు స్పష్టం చేశారు. ప్రతి అధికారి తన విధులు ప్రజల న్యాయపోరాటానికి బాటలు వేయడంలో కీలకమని ఎస్పీ సూచించారు. స్టేషన్ ప్రాంగణ పరిశుభ్రత లేమిని సూచిస్తూ ఎస్పీ పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశు భ్రంగా ఉంచుకోవాలని హెచ్చరించారు. అదేవిదంగా స్టేషన్ ఆవరణలో కేసుల్లో సీజ్ చేసిన వాహనాలు క్రమబద్ధంగా, శుభ్రంగా లేకుండా ఉన్న విషయాన్ని ఎస్పీ గుర్తించి కేసులో సీజ్ అయిన వాహనం అనేది కేవలం పరికరం కాదు అది న్యాయానికి మౌన సాక్ష్యం. అలాంటి సాక్ష్యాన్ని నిర్లక్ష్యం చేయరాదాని వెంటనే వాహనాలన్నింటినీ శుభ్రపరచి, కేసు వారీగా క్రమబద్ధీకరించి, రికార్డుల్లో సరిగా నమోదు చేయాలని ఎస్పీ అన్నారు. ఈ తనిఖీలో ఏఆర్ అదనపు ఎస్పీ వీరారెడ్డి, వనపర్తి డీఎస్పీ వెంకటేశ్వరరావు, కొత్తకోట సీఐ రాంబాబు, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్లు శ్రీనివాస్, అప్పలనాయుడు, కొత్తకోట ఎస్సై ఆనంద్ మరియు ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



## సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను సందర్శించిన సీఐ శివశంకర్

**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఆదేశాల మేరకు గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో భద్రతా చర్యలను మరింత బలోపేతం చేయడానికి నారాయణపేట సీఐ శివశంకర్, రూరల్ ఎస్సై రాముడులు రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సమస్యాత్మక, సెన్సిటివ్, హైపర్ సెన్సిటివ్ పోలింగ్ కేంద్రాలను మంగళవారం సందర్శించారు. నారాయణపేట మండలంలోని జాజాపూర్, అభంగాపూర్, కోటకొండ గ్రామాల్లోని పోలింగ్ స్టేషన్లను పరిశీలించి అక్కడి ఏర్పాట్లు, భద్రతా పరిస్థితు లను సమీక్షించారు. ఎన్నికల సందర్భంగా ఎలాంటి అవాం ఛనీయ ఘటనలు జరగ కుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేయాలని సంబంధిత ఎస్సై, స్టేషన్ సిబ్బందికి సూచించారు. పోలింగ్ కేంద్రాల వద్ద నిర్దిష్ట దూరంలో మార్కింగ్ చేయించి, ప్రచారం, పార్టీ గుర్తులను ప్రదర్శించడం పూర్తిగా నిషేధించాలనీ, ఎన్నికల నిబంధనలను ఖచ్చితంగా అమలు చేయాలని ఆదేశించారు. ఎన్నికలను ప్రభావితం చేసే డబ్బు, మద్యం, ఇతర అక్రమ రవాణా పై నిఘా ఉంచేందుకు ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామాల్లోని విలేజ్ పోలీస్ అధికారులు ముందస్తు సమాచారాన్ని సేకరించి, ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా కృషి చేయాలని సూచించారు. పోలింగ్ రోజున సమస్యాత్మక కేంద్రాల్లో కట్టుదిట్టమైన భద్రతా బందోబస్తు ఏర్పాటు చేయబడుతుందని, ఓటర్లు ఎలాంటి ఇబ్బందులు లేకుండా స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకునే విధంగా అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.



## సమస్యాత్మక పోలికేంద్రాలపై పటిష్ట బందోబస్తు

## అల్లంపూర్ సిఐ రవిబాబు



**సూర్య ఉండవెల్లిన్యూస్:** ఈనెల 17న జరిగే మూడో విడత పోలింగ్ కేంద్రాల్లోనూ సమసాత్మకమైన గ్రామపంచాయతీలోని పటిష్టంగా పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేసినట్లు అలంపూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ రవి బాబు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని బైరాపురం ఉండవల్లి తక్కశిల ప్రకటూరు గ్రామ పంచాయతీలోని పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా సిఐ రవిబాబు మాట్లాడుతూ.. పోలింగ్ ప్రశాంతంగా నిర్వహించేందుకు పోలీస్ శాఖ పరిధిలో అన్ని ఏర్పాట్లు చేసినట్లు వారు తెలిపారు. ఈనెల 9న విత్ డ్రా సందర్భంగా అభ్యర్థులు ఎటువంటి ఒత్తిళ్లకు గురికాకుండా స్వేచ్ఛాయి తండా విత్ డ్రా చేసుకునేందుకు అవకాశం ఉన్నదని బలవంతంగా దౌర్జన్యానికి ఒత్తిడి గురి అయ్యే అభ్యర్థులకు పోలి శాఖ అండగా నిలుస్తుందని తెలిపారు. ఇబ్బందులు పడుతున్న అభ్యర్థులకు అన్ని విధాలుగా ఎన్నికల నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉండవెల్లి ఎస్ఐ శేఖర్ ఎన్నికల నిర్వహణ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అభ్యర్థిని సర్పంచ్‌గా గెలిపించాలని పెద్దచింతకుంట గ్రామ ఓటర్లను కోరిన ఎస్ సూర్య మోహన్ రెడ్డి



**మరికల్ సూర్య న్యూస్:** మరికల్ మండలం పెద్దచింతకుంట గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రచారం జోరుగా సాగుతుంది. మంగళవారం నారాయణపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎస్.సూర్యమోహన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ తరుపున సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తిరుపతమ్మకి బ్యాట్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను కోరారు. ప్రచారంలో పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని గ్రామాభివృద్ధి జరగాలంటే గ్రామ సర్పంచ్ అభ్యర్థి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన తిరుపతమ్మకు అత్యధిక ఓట్లు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అంజి రెడ్డి, మహిళలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ ఎన్నికలపై పీఓలు ఎపీఓలకు శిక్షణ



**ఉప్పునుంతల, సూర్యన్యూస్:** ఈనెల 17న జరగనున్న గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో పోలింగ్ అధికారులు (పీఓలు), సహాయక పోలింగ్ అధికారులు (ఎపీఓలు)కు మంగళవారం ఉప్పునుంతల యశోదమ్మ ఫంక్షన్ హాల్‌లో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఎన్నికల ప్రక్రియను పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా నిర్వహించాల్సిన బాధ్యతపై అధికారులకు పూర్తి అవగాహన కల్పించారు. పోలింగ్ కేంద్ర ఏర్పాట్లు, బ్యాలెట్ బాక్స్ వినియోగం, ఓటర్ల గుర్తింపు, ఫారమ్‌ల వినియోగం, రూల్స్ %డ% రెగ్యులేషన్స్ వంటి అంశాలను అధికారులు వివరించారు.పీఓలు, ఎపీఓలు ప్రశ్నలు అడిగి సందేహాలు నివృత్తి చేసుకున్నారు. ఎన్నికల రోజున ఎటువంటిలో పాలు లేకుండా శాంతియుత, సజావుగా పోలింగ్ నిర్వహించేందుకు అధికారులు మార్గదర్శకాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ వరుణ్ తేజ, తహసీల్దార్ సునీత, ఎంఈఓ చంద్రశేఖర్, హైస్కూల్ హెడ్‌మాస్టర్ శ్రీనివాస్‌రెడ్డి, వెల్టూర్ హైస్కూల్ నుండి రవిశంకర్, ఎంపీవో వెంకటేశ్వర్లు, సూపరింటెండెంట్ వెంకటేష్ పాల్గొన్నారు.

## ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగులకు ఉచిత వైద్య పరీక్షలు

**పాలమూరు సూర్య న్యూస్:** ఆర్టీసీ రిటైర్డ్ ఎంప్లాయిస్ ఫోరం ఆధ్వర్యంలో గురువారం స్థానిక ఎస్వీఎస్ హస్పేటల్ లో ఉచిత కన్సల్టెన్సీ, వైద్య పరీక్షలు నిర్వహించనున్నట్లు ఆర్టీసీ రిటైర్డ్ ఎంప్లాయిస్ ఫోరం అధ్యక్షుడు రాజసింహుడు, కార్యదర్శి రవీందర్ రెడ్డి, అంజన్న లు తెలిపారు. ఈ వైద్య పరీక్షలు ఉదయం 9 గంటలకు మొదలవుతాయని, ఇట్టి శిభిరం లో విశ్రాంత ఉద్యోగులకు అవసరమయ్యే వైద్య పరీక్షలు ఆయా సంబంధిత డాక్టర్లతో నిర్వహించి, తగు సలహాలు, సూచనలు ఇస్తారని వారు తెలిపారు. కనుక ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగులు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగపరుచుకోగలరని వారు విజ్ఞప్తి చేశారు.

## సింగార్ బేస్‌లో ఘనంగా అయ్యప్ప పడిపూజ



**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** నారాయణపేట జిల్లా కేంద్రంలోని సింగర్ బేస్ వీధిలో 12వ పాదం అయ్యప్ప పడిపూజ జంగిటి రాఘ వేందర్ నివాసంలో మంగ ళవారం అయ్యప్ప స్వామి పడిపూజ అంగరంగ వైభ వంగా నిర్వహించారు. గురు స్వాములు అప్పి,కాకర్ల భీమయ్య, జంగిటి వెంకటేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన అయ్యప్ప పడిపూజ కార్యక్రమానికి అయ్యప్ప స్వామి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఉదయం నుండి అయ్యప్ప నామస్మరణతో మారుమ్రో గింది. ప్రతి సంవత్సరము మాదిరిగానే ఈ సంవత్స రము సైతం అయ్యప్ప 12వ పాదపూజ కార్యక్రమాలు జంగిటి రాఘవేందర్,జంగిటి మల్లేష్ ఇంట్లో ఈ కార్యక్ర మాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గురు స్వాము లు బాబు, బొంబాయి బాలా జీ, యాదగిరి అంజి, శంకర్ రెడ్డి, ఎస్ సిరి, కాకర్ల అశోక్, రఘు, కాకర్ల మహేష్, అయ్య ప్ప, కృష్ణ, సచిన్, బాలు, అశో క్ లతో పాటు అయ్యప్ప స్వామి భక్తులు, సివిల్ స్వాములు, సతీష్ గౌడ్, శివశరణప్ప, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సుధాకర్, సాకలోనిపల్లి అయ్యప్ప స్వామి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సాంస్కృతిక వారసత్వానికి ప్రతీకగా తెలంగాణ తల్లి విగ్రహం

## జిల్లా అటవీశాఖ అధికారి అరవింద్ ప్రసాద్ రెడ్డి



**సూర్య, వనపర్తి ప్రతినిధి** :తెలంగాణ అస్తిత్వం, ఆత్మగౌరవం, సాంస్కృతిక వారసత్వానికి తెలంగాణ తల్లి విగ్రహం ప్రతీకగా నిలుస్తుందని జిల్లా అటవీశాఖ అధికారి అరవింద్ ప్రసాద్ రెడ్డి అన్నారు.తెలంగాణ ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో వనపర్తి జిల్లా ఐడిఓసి ఆవరణలో నూతనంగా ఏర్పాటు చేసిన తెలంగాణ తల్లి విగ్రహాన్ని మంగళవారం జిల్లా అటవీశాఖ అధికారి అరవింద్ ప్రసాద్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ అస్తిత్వం, ఆత్మగౌరవం, సాంస్కృతిక వారసత్వానికి తెలంగాణ తల్లి విగ్రహం ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. ఐడిఓసి లో ఏర్పాటు చేసిన ఈ విగ్రహం జిల్లా ప్రజలకు స్ఫూర్తి నింపేలా ఉండాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. భవిష్యత్ తరాలకు తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలు, విలువలను చేరవేయడానికి ఈ విగ్రహం ఉపయోగపడుతుందని తెలిపారు.ఐడిఓసి ఆవరణలో ఏర్పాటు చేసిన ఈ విగ్రహం ఎత్తు 12 అడుగులు ఉండగా,దిమ్మె ఎత్తు ఆరు అడుగులు, మొత్తంగా 18 అడుగుల విగ్రహాన్ని ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## నన్ను గెలిపిస్తే... ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా ప్రభాకర్ గౌడ్



**మల్దకల్ సూర్య న్యూస్:** ప్రజాసేవకే జీవితాన్ని అంకితం చేస్తున్నట్లు సర్పంచ్ అభ్యర్థిగా ప్రభాకర్ గౌడ్ అన్నారు. జోగులాంబ గద్వాల జిల్లా ధరూర్ మండలం పరిధిలోని చింతరేవుల గ్రామంలో మంగళవారం ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి బలపరిచిన అభ్యర్థి ప్రభాకర్ గౌడ్ దంపతులు ఇంటింటికి తిరిగి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ప్రభాకర్ గౌడ్ మాట్లాడుతూ: చింతరేవుల గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా రెండవసారి పోటీ చేస్తున్న ఉంగరం గుర్తు రావడంతో ఆశీర్వదించి ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు. అనంతరం ప్రజాసేవ చేయాలన్న ఉద్దేశంతో సర్పంచిగా పోటీ చేయడం జరుగుతుందన్నారు. తమను భారీ మెజార్టీతో గెలిపిస్తే ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేస్తానని చెప్పారు. గ్రామంలో ఎలాంటి సమస్యలు ఉన్న తక్షణమే పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. మీ ఇంటి బిడ్డగా నన్ను ఆశీర్వదించాలని కోరారు. ఓటు వేసే ముందు ఒక్కసారి ఆలోచించాలని, అభివృద్ధికి నాంది పలకాలని కోరారు. ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందే విధంగా కృషి చేస్తానని తెలియజేశారు.

## తుమ్మిళ్ల -మాంధొడ్డి రోడ్డుకు మోక్షం ఎప్పుడు ?...



**రాజోలి సూర్య న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా రాజోలి మండలం తుమ్మిళ్ళ గ్రామం నుంచి మాన్ దొడ్డికి వెళ్లి రహదారి గత నాలుగేళ్ల క్రితం నుంచి కంకరకే పరిమితమైంది ఈ కంకరపై వెళ్లే వాహనదారులు నరకయాతన పడుతున్నారు అయినా ప్రభుత్వం ప్రభుత్వాధికారులు నిమ్మకు నీరెత్తినట్లు ఉన్నారు రాజోలి మండల కేంద్రానికి వెళ్లాలంటే ఈ దారే ప్రధాన మార్గం కావున ఈ రహదారి పై నిత్యం వాహనాల రాకపోకలు జరుగుతుంటాయి కావున ఈ రహదారి ఎప్పుడు పూర్తవుతుందో అని అటు తుమ్మెళ్ళ గ్రామ ప్రజలు ఇటు మాన్దొడ్డి గ్రామ ప్రజలు ఆందోళన చేస్తున్నారు ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్డు కాంట్రాక్టర్ పై ఒత్తిడి తెచ్చి రోడ్డు పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఇరు గ్రామాల ప్రజలు కోరుతున్నారు

## కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపుతోనే గ్రామాలలో సమగ్ర అభివృద్ధి సాధ్యం



**రేవల్లి సూర్య న్యూస్ :** స్థానిక సంస్థల సర్పంచ్ మొదటి విడత ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం చెన్నారం, గొల్లపల్లి, రేవల్లి, నాగపూర్ గ్రామంలలో ఎమ్మెల్యే మేఘారెడ్డి పాల్గొన్నారు. ఆయా గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులతో కలిసి ప్రచారం చేశారు. ఎమ్మెల్యే మేఘారెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ అధికారంలో ఉన్న 10ఏండ్ల కాలంలో ప్రజలకు ఒక రేషన్ కార్డ్,నూతన ఇల్లు, మహిళలకు వడ్డీ లేని రుణాలు వంటివి ఇవ్వలేదన్నారు. నేడు మన ఇందిరమ్మ రాజ్యంలో ఇల్లు లేని నిరుపేదలకు ఇండ్లు,మహిళలకు ఆర్టీసీ ఉచిత ప్రయాణం, విద్యుత్, రైతు రుణమాఫీ, రైతు భరోసా, రైతులకు రాయితీపై విత్తనాలు యాంత్రిక పనిముట్లు లాంటి అనేక పథకాలు చేపట్టిందని పేర్కొన్నారు. ప్రస్తుతం కొనసాగుతున్న సర్పంచ్ ఎన్నికల్లో ప్రతి గ్రామంలో కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులను గెలిపిస్తే గ్రామంలో పూర్తిస్థాయి అభివృద్ధి కొనసాగుతుందని, కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థిని గెలిపించాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

## ముగిసిన ఎన్నికల ప్రచారం

**నవాబుపేట్ సూర్య న్యూస్:** మండలంలో గ్రామ పంచాయతీ ఎన్నికల తొలి విడత ప్రచారం మంగళవారం సాయంత్రంతో ముగిసింది.గత ఆరు రోజులుగా మండల వ్యాప్తంగా గ్రామ గ్రామాలలో గ్రామపంచాయతీ ఎన్నికల ప్రచారం జోరుగా కొనసాగింది.ఎన్నికల సంఘం నిబంధనల మేరకు మంగళవారం సాయంత్రంతో ప్రచారానికి తెర పడింది.నేటి నుండి ఎన్నికల జరిగే వరకు గుంపులు గుంపులుగా జనాలు ఉండరాదని, ఎవరైనా ఓటర్లను ప్రలోభాలకు గురిచేసిన,ఎన్నికల నియమావళిని ఉల్లంఘించిన వారిపైన చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని ఎస్సై విక్రమ్ తెలిపారు.

## ఘనంగా సోనియాగాంధీ పుట్టినరోజు వేడుకలు



**పెబ్బేర్ సూర్య న్యూస్ :** తెలంగాణ రాష్ట్రాన్ని ప్రసాదించిన సోనియాగాంధీ 79 వ పుట్టినరోజు వేడుకలను పెబ్బేరు మున్సిపల్ కేంద్రంలో మంగళవారం సుభాష్ చౌరస్తాలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఆమె చిత్రపటానికి పూలమాలవేసి కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేసి ఘనంగా సంబరాలు చేశారు. జిల్లా బ్లాక్ కాంగ్రెస్. అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్. మాట్లాడుతూ 60 ఏళ్ల సుదీర్ఘ తెలంగాణ కళా సహకారం చేసిన ఘనత ఆమెకే దక్కుతుందని అన్నారు.బడుగు బలహీన వర్గాలకు ఆమె ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా న్యాయం చేసే దిశగా కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో. మార్కెట్ వైస్ చైర్మన్. ఎద్దుల విజయవాడ రెడ్డి. మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు. కొంచెం దయాకర్ రెడ్డి. రంజిత్. సత్యనారాయణ. తిరుపతయ్య . భాను ప్రకాష్ రెడ్డి. కురుమూర్తి. శివసాయి. రాములు యాదవ్ .మహిళా నాయకురాలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

సూర్య www.suryaa.com
బుధవారం
10 డిసెంబర్2025

## కాంగ్రెస్ పార్టీ తోనే గ్రామాలు అభివృద్ధి : ఎమ్మెల్యే మెగా రెడ్డి



**గోపాలపేట సూర్య:** కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు తోనే గ్రామాలు అభివృద్ధి చేసుకో వడానికి సాధ్యప డుతుందని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు మంగళవారం స్థానిక సంస్థ ఎన్నికల్లో భాగంగా ప్రచారానికి వచ్చిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మరో 10 ఏండ్లు కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తే గ్రామాల అభివృద్ధి చెందుతాయని ఇందిరమ్మ ఇండ్లు ఉచిత విద్యుత్తు రేషన్ కార్డులు సన్న బియ్యం ఉద్యోగాలు మిగిలిపోయిన పనులను అభివృద్ధి చేసుకోవాలంటే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ఆయన అన్నారు మురికి కాలువలు సిసి రోడ్లు నిర్మాణం చేపడుకునేందుకు కృషి చేస్తానని తెలిపారు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ని గెలిపించి మరింత అభివృద్ధికి తోడ్పాటు అందించాలని అన్నారు బి ఆర్ఎస్ పార్టీ కబ్జాకోరుల మాటలు నమ్మి మోసపోతే ఇబ్బందులు ఎదుర్కొంటారని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో వనపర్తి మార్కెట్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ నాయకులు సత్య శిలా రెడ్డి డాక్టర్ పగిడాల శ్రీనివాస్ రెడ్డి టౌన్ అధ్యక్షుడు శివన్న సర్పంచ్ అభ్యర్థి సువర్ణ ఆంజనేయులు తదితరులు ఉన్నారు

## ఏకగ్రీవ సర్పంచులను సన్మానించిన మాజీ ఎమ్మెల్యే ఎస్.ఆర్.రెడ్డి



**నారాయణపేట టౌన్ సూర్య న్యూస్ :** ఏకగ్రీవమైన ఇరువురు బిఆర్ఎస్ పార్టీ కి చెందిన సర్పంచులను మాజీ ఎమ్మెల్యే యస్. రాజేందర్ రెడ్డి మంగళవారం శాలువాతో సన్మానించారు. దామరగిద్ద మండలం బాపన్ పల్లి, నారాయణపేట మండలం ఊటకుంట తండా సర్పంచి స్థానాలు ఏకగ్రీవం అయ్యాయి. దామార గిద్ద మండలం బాపన్ పల్లి గ్రామానికి చెందిన సర్పంచ్‌గా గవినోళ్ళ శ్రీనివాస్, నారాయ ణపేట మండలం ఊటకుంట తండాకు చెందినా సర్పంచ్ వెంకట్ నాయక్‌లు ఇద్దరు కూడా బిఆర్ఎస్ పార్టీ వారు కావడంతో వీరికి నారాయణ పేట జిల్లా కేంద్రం క్యాంపు కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మాజీ శాసనసభ్యులు యస్.రాజేందర్ రెడ్డి శాలువా, పూలమాలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్.ఆర్ రెడ్డి మాట్లాడుతు గ్రామాలను అభివృద్ధి చేసి ఆదర్శంగా నిలవాలని వారికి సూచిం చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి అమ్మకొల్ల శ్రీనివాస్ రెడ్డి,నాయకులు విజయ్ సాగర్,చెన్నారె డ్డి,సుదర్శన్రెడ్డి, నాగిరెడ్డి, వడెప్ప తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించండి : ఎమ్మెల్సీ కుచ్‌కుల దామోదర్ రెడ్డి



**తెలకపల్లి సూర్య న్యూస్ :** స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచి, వార్డు సభ్యులుగా కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థు లను గెలిపించాలని ఎమ్మెల్సీ కుచ్ కుల దామోదర్ రెడ్డి కోరారు, మండల కేంద్రంలో మంగళవారం ఎమ్మెల్సీ కుచ్ కులదామోదర్ రెడ్డి కాంగ్రెస్ బలపరిచిన సర్పంచి అభ్యర్థి కొమ్ము చంద్రశేఖర్ ను గెలిపించాలని ప్రచారం చేస్తూ ఓటర్లను అభ్యర్థించారు, సింగల్ విండో వైస్ చైర్మన్ మామిళ్ళపల్లి యాదయ్య మార్కెట్ డైరెక్టర్ బల్స్ శ్రీరాములు కాంగ్రెస్ పార్టీ మహిళలు మాజీ ఎంపిటిసి విజయలక్ష్మి మామిళ్ళపల్లి శారదకార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## డోకూరు గ్రామంలో ప్రచారాల జోరు

**దేవరకద్ర సూర్య న్యూస్ :** దేవరకద్ర మండలం డోకూరు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా సూర్యనారాయణ గడపగడపకు వెళ్లి మీ యొక్క అమూల్యమైన ఓటు ఫుట్బాల్ గుర్తుపై వేసి సర్పంచ్ అభ్యర్థిగా గెలిపించాలని గ్రామంలో ప్రతి ఏ ఒక్కరికి అందుబాటులో ఉండి సమస్యలను పరిష్కరించేందుకు ఎల్లవేళలా కృషి చేస్తామని ఓటర్లను అభ్యర్థించారు. ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళలు విస్తృతంగా ప్రచారం చేశారు.

## కెసిఆర్ దీక్ష అమరుల త్యాగ ఫలితమే నేటి తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు

### - మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి



**మక్తల్ సూర్యన్యూస్:** కెసిఆర్ దీక్ష అమరుల అగ ఫలితమే నేటి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు పునాది లాంటిది అని మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి అన్నారు. మంగళవారం బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన విజయ్ దివాస్ కార్యక్రమంలో భాగంగా అంబే ద్కర్ చౌరస్తాలో డాక్టర్ బి.ఆర్ అంబేద్క ర్‌కి పూలమాల వేసిన అనంతరం తెలంగాణ తల్లివిగ్రహానికి పాలాభిషేకం చేసిన అంతరం స్థానిక ప్రభుత్వాసు పత్రిలో రోగులకు పండ్లు బ్రేడ్లను పంపిణీ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు విషయంలో కెసిఆర్ ప్రజాస్వామ్య బద్ధంగా ఉద్యమాన్ని నడిపి ఆనాటి కేంద్రంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని మెడలు వంచి రాష్ట్ర ప్రక్రియను ప్రారంభం చేస్తున్నాం అని ప్రకటింపజేసిన చరిత్ర కేసీఆర్‌కి దక్కుతుందని ఆయన కొనియాడారు కాంగ్రెస్ పార్టీ తెలంగాణ విషయంలో దొంగ వైఖరి వాలంబించడం వలననే వందలాది మంది విద్యార్థులు ప్రాణాలు కోల్పోయే పరిస్థితి వచ్చిందని దానికి కాంగ్రెస్ పార్టీ మూల్యం చెల్లించుకోక తప్పదు అన్నారు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత ప్రజలను నిలువుగా మోసం చేసిందని తెలిపారు 6 గ్యారెంటీలో ఒకటి కూడా అమలు చేయకుండా ప్రజలను మభ్య పెడుతున్నారని తెలిపారు స్థానిక సమస్య ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచే అభ్యర్థు లకు తగిన బుద్ధి చెప్పాలని ఆయన పిలుపు నిచ్చారు. మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పి నరసింహ గౌడ్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కొత్త శ్రీనివాస్ గుప్తా పట్టణ అధ్యక్షుడు చిన్న హనుమం తు ప్రధాన కార్యదర్శి అశోక్ కుమార్ గౌడ్ మాజీ కౌన్సిలర్లు అన్వర్ హుస్సేలు జగ్గలి రాములు మొగిలి అప్ప జుట్ల శంకర్ శివారెడ్డి సాగర్ కుమారి రవి మనన్ రాజు ఎలిగండ్ల బాలప్ప వినోద్ అమ్రేష్ నేతాజీ రెడ్డి ఈశ్వర్ యాదవ్ నరసింహులు నాయుడు అప్పి గౌడు నవీన్ గౌడ్‌లు పాల్గొన్నారు

## మార్చ్ 14 నుండి ఏప్రిల్ 16 వరకు పది పరీక్షలు - డిఈఓ ప్రవీణ్ కుమార్

**మహబూబ్‌నగర్ సూర్యన్యూస్:** తెలంగాణా రాష్ట్ర వ్యాప్తంగా పదవతరగతి పబ్లిక్ పరీక్షలు 2026 మార్చ్ 14 నుండి ఏప్రిల్ 16 వరకు జరుగుతాయని జిల్లా విద్యాశాఖాధికారి ఎ.ప్రవీణ్ కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. పరీక్షలు ఉదయం9.30 గంటలనుండి మధ్యాహ్నం 12.30 వరకు జరుగుతాయని, సామాన్య శాస్త్ర పరీక్షలు ఉదయం 9.30 గంటల నుంచి ఉదయం 11.00 గంటల వరకు జరుగుతాయని తెలిపారు. విద్యార్థులు పరీక్షలకు బాగా సిద్ధం కావడం కోసం ఒత్తిడికి గురికాకుండా ప్రశాంతంగా చదువుకోవడం కోసం పరీక్షకూ పరీక్షకూ మధ్య కావలసినంత వ్యవధిని ఏర్పాటు చేయడం జరిగిందని వారు తెలిపారు. మహబూబ్‌నగర్ జిల్లాలో ఇప్పటివరకు 13271 మంది విద్యార్థులు పదవతరగతి పరీక్షలు రాయడం కోసం నమోదు చేసుకున్నారనీ అరవైకి పైచిలుకు పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయనున్నామని వారు తెలియజేసారు. ఇతర వివరాలకోసం ప్రభుత్వ పరీక్షల సహాయ కమిషనర్ జి.కమలాకర్‌ని సంప్రదించాలని వారు ప్రకటనలో తెలియజేశారు. రెగ్యులర్ విభాగంలో మార్చ్ 14 న తెలుగు,18 న హిందీ,23 న ఇంగ్లీష్, 28 న మాథమాటిక్స్,ఏప్రిల్ 2 న ఫిజిక్స్,7 న బయాలజీ,13 న సోషల్ పరీక్షలు నిర్వహిస్తారు.

## తెలంగాణ రాష్ట్రాన్ని దేశానికి దిక్సూచిగా మార్చిన ఘనత కేసీఆర్ దే

### - రాష్ట్ర ప్రయోజనాలను ఆంధ్రకు తాకట్టు పెట్టేవిధంగా రేవంత్ రెడ్డి పాలన
### - అంబేద్కర్ విగ్రహానికి పూలమాలల వేసిన మాజి మంత్రి. నిరంజన్ రెడ్డి



**సూర్య, వనపర్తి ప్రతినిధి:** ఎన్నో ఒడిదొడు కులు, నిర్బంధాలు ఎదుర్కొని కేసీఆర్ సచ్చేడో... తెలంగాణ వచ్చాడో అంటూ కేసీఆర్ ఆమరణ దీక్షతో కేంద్రం దిగొచ్చి ప్రకటన చేయడంతో రాష్ట్రాన్ని సాధించి, అభివృద్ధిలో అగ్రభాగాన నిలిపారని. దేశ చిత్రపటంలో మాయమైన తెలంగాణ రాష్ట్రాన్ని దేశానికి దిక్సూచిగా మార్చిన ఘనత కేసీఆర్ దేనని మాజి మంత్రి. నిరంజన్ రెడ్డి కొనియాడారు. విజయ దివాస్ సందర్భంగా మంగళవారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి ఆయన పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ డిసెంబర్ 9న కేసీఆర్ ఆత్మార్ప ణకు సంకల్పించిన సందర్భంగా విజయ దివాస్‌గా జరుపుకుంటున్నామని అన్నారు. ఆంధ్ర నాయకుల చెప్పు చేతుల్లో తెలంగాణ కాంగ్రెస్ ఉందని, రాష్ట్ర ప్రయోజనాలను ఆంధ్రకు తాకట్టు పెట్టేవిధంగా రేవంత్ రెడ్డి పాలన ఉన్నదని నిరంజన్ రెడ్డి ఆరోపించారు. కేసీఆర్ ఆమరణ దీక్ష, అమరవీరుల త్యాగాల వల్ల వచ్చిన రాష్ట్రం నేడు తిరోగమన దశలో ఉందని... ఇది భావితరాలకు ప్రమాదకరం అని ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణలో సుపరిపాలన కావాలంటే మళ్ళీ కేసీఆర్ సర్కార్ రావాలని పిలుపునిచ్చారు.

## తొలి విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు

### నేటి సాయంత్రం 5 గంటలకు ప్రచారం బంద్ : కలెక్టర్

**నాగర్ కర్నూల్,సూర్య న్యూస్:** నాగర్‌కర్నూలు జిల్లాలో ఈనెల 11వ తేదీన (గురువారం) జరగనున్న తొలి విడత గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా, ఎన్నికల ప్రచారంపై నాగర్ కర్నూల్ జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ క్షేత్రస్థాయి అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. తొలి విడత ఎన్నికలు జరిగే కల్వకుర్తి, ఊరుకోండ, వెల్దండ, వంగుర్, తాడూరు, తెలకపల్లి ఆరు మండలాల పరిధిలో మంగళవారం సాయంత్రం 5:00 గంటల (17:00 %ష్ట్రతీం%) వరకు మాత్రమే అభ్యర్థులు తమ ప్రచారాన్ని ముగించాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ స్పష్టం చేశారు. ఆ తర్వాత బహిరంగ ప్రచారానికి అనుమతి ఉండదు. నిషేధాజ్ఞల అమలు: ఎన్నికల సజావుగా నిర్వహణ కోసం ఇప్పటికే ఈ ఐదు మండలాల్లో నిషేధాజ్ఞలు ఈరోజు సాయంత్రం 5 గంటల నుండి (%ూవఌ 163 దీచీూా%) అమలులోకి వస్తాయి. ఐదుగురు లేదా అంతకంటే ఎక్కువ మంది గుమిగూడటం నిషేధం. ?మద్యం దుకాణాలు బంద్: ఈరోజు సాయంత్రం 5 గంటల నుంచి పోలింగ్ మరియు ఓట్ల లెక్కింపు ముగిసే వరకు ఈ ప్రాంతాలలో అన్ని మద్యం దుకాణాలను మూసివేయాలని అధికారులు ఆదేశించారు. ?పోలింగ్ వివరాలు: పోలింగ్ డిసెంబర్ 11వ తేదీ, గురువారం ఉదయం 7:00 గంటల నుంచి మధ్యాహ్నం 1:00 గంటల వరకు నిర్వహించబడుతుంది. ?ఓట్ల లెక్కింపు: పోలింగ్ ముగిసిన అనంతరం, అదే రోజు (డిసెంబర్ 11నాడు) సాయం త్రం ఓట్ల లెక్కింపు మరియు ఫలితాల వెల్లడి జరుగుతుందని, పలితాల అనంతరం ఎలాంటి ఊరేగింపులు చేరుకుందని కలెక్టర్ తెలిపారు.

విలేకరులు కావలెను
సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో
పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు
మహబూబ్‌నగర్ జిల్లా : హన్వాడ, భూత్పూర్,
కౌకుంట్ల, రాజాపూర్, మిడ్జిల్, మూసాపేట, దేవరకద్ర రూరల్
వనపర్తి జిల్లా : వనపర్తి రూరల్, పెద్దమందడి,
కొత్తకోట, పాన్‌గల్, ఖిల్లఘణపురం
నాగర్‌కర్నూల్ జిల్లా : అమ్రాబాద్, బల్మూర్, మన్ననూర్,
కొల్లాపూర్, పెంట్లవెల్లి, తాడూరు, తిమ్మాజిపేట,
జోగులాంబగద్వాల జిల్లా :
ఇటిక్యాల, ఎర్రవల్లి, వడ్డేపల్లి, గట్టు, మానోపాడు
ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757